మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి

బుధవారం 17 ఏప్రిల్ 2024 పేజీలు 8

# వామ్మో కల్వకుర్తా...!

- ప్లాటు కొన్నామంటే అంతే.....?
- హడలెత్తుతున్న కొనుగోలుదారులు....!
- రోజురోజుకు పేట్రేగిపోతున్న రియల్ వ్యాపారులు
- అరచేతిలో వైకుంఠం చూపిస్తూ ప్రజలను మోసం చేస్తున్న రియల్టర్లు
- రియల్ వ్యాపారుల ఆగడాలు అధికారులు అరికట్టేనా



**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** కల్వకుర్తి పట్టణంలో అక్రమాలకు పాల్పడే కొందరు రియల్ వ్యాపారులు వారి ఆగడాలు అంతా ఇంత కాదు. గత ప్రభుత్వంలో అధికారుల అండ దండలతో అక్రమ వెంచర్లకు తెరలేపిన రియల్టర్లు అమాయక ప్రజలను మోసం చేస్తూ ధనార్జనే ధ్యేయంగా అందిన కాడికి దోచుకున్న విషయం తెలిసిందే, అక్రమాలకు పాల్పడిన కొందరు రియల్ వ్యాపారుల బాగోతం ఒక్కొక్కటి బయట పడుతుండడంతో వామ్మో కల్వకుర్తా! ప్లాట్ కొన్నామంటే అంతే అన్న చందంగా కల్వకుర్తి వెంచర్ల పరిస్థితి తయారైందని చెప్పవచ్చు, కల్వకుర్తి మున్సిపాలిటీ, మండల పరిధిలో ఉన్న వెంచర్లపై గత నెల రోజుల నుండి పత్రికలలో వస్తున్న కథనాలపై స్పందించిన అధికారులు తూతూ మంత్రంగా వెంచర్లపై చర్యలు చేపట్టి చేతులు దులుపుకున్నారు, సర్వే నెంబర్ 54/ ఏ వెంచర్ లో మున్సిపాలిటీకి సంబంధించిన 1400 గజాల స్థలాన్ని బీఆర్ఎస్ నేత, ఓ కౌన్సిలర్ భర్త ప్లాట్లుగా చేసి ఆక్రమించుకున్నారు, ఆ వెంచర్ స్థలాన్ని మున్సిపల్ అధికారులు ఇప్పటివరకు స్వాధీనం చేసుకోలేకపోయారు, అధికారుల పనితీరు ఎలా ఉందో ఈ వెంచరే ఉదాహరణ, రోజురోజుకు పేట్రేగిపోతున్న రియల్ వ్యాపారులకు అధికారుల అండదండ మెండుగా ఉన్నాయని చెప్పవచ్చు, అదేవిధంగా కల్వకుర్తి మండల పరిధిలోని తాండ్ర శివారులో సర్వేనెంబర్ 342, 343, 344, 345, 346లో 20 ఎకరాల్లో ఏర్పాటుచేసిన వెంచర్ పై అధికారులు నామ్ కే వాస్తిగా పరిశీలించిన విషయం తెలిసిందే, అదేవిధంగా కుర్మిద్ద శివారులో సర్వేనెంబర్ గల 33,34,35,36,37 వంద ఎకరాల్లో ఏర్పాటుచేసిన వెంచర్లు అంతులేని అక్రమాలు జరిగాయని విమర్శలు వ్యక్తమవుతున్నాయి, అదే శివారులో గల సర్వేనెంబర్ 25,26,27 లో ఏర్పాటుచేసిన 30 ఎకరాల వెంచర్లో ఎలాంటి అనుమతులు లేకుండా ప్లాట్లుగా చేసి స్కీం ద్వారా విక్రయిస్తున్న విషయం అందరికీ తెలిసిందే, ఆ ప్లాట్లు రిజిస్ట్రేషన్ కాక ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్న విషయం తెలుస్తుంది, అరచేతిలో వైకుంఠం చూపిస్తూ కొందరు రియల్ వ్యాపారులు ప్రజలను నట్టేట ముంచుతున్నారు, ఇదేమిటని కొందరు కొనుగోదారులు ప్రశ్నిస్తే బుక్కాయిస్తూ మాట్లాడడం, సోషల్ మీడియా ద్వారా తమకు అనుకూలమైన పోస్టులు పెడుతూ తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారు, ఈ వెంచర్ల బాగోతం

మిగతా 2లో

# 18 నుండి నామినేషన్ల స్వీకరణ

## : జిల్లా ఎన్నికల అధికారి జి రవి నాయక్

**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** ఈ నెల 18 నుండి లోక్ సభ ఎన్నికల నామినేషన్లను స్వీకరించనున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ జి.రవి నాయక్ అన్నారు.మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం కాన్ఫరెన్స్ హాల్లో గుర్తింపు పొందిన రాజకీయపార్టీల ప్రతినిధులతో జిల్లా ఎన్నికల అధికారి సమావేశం ఏర్పాటుచేసి, నామినేషన్ల ప్రక్రియపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ నెల 18 నుండి 25 వరకు నామినేషన్ల స్వీకరణ ఉన్నట్లు, ఈ నెల 21 న ఆదివారం మినహాయించి, మిగతా 7 రోజులు ఉదయం 11.00 గంటల నుండి మ. 3.00 గంటల వరకు సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం లో కలెక్టర్ ఛాంబర్ లో రిటర్నింగ్ అధికారి నామినేషన్లు స్వీకరించనున్నట్లు తెలిపారు.. నామినేషన్ వేయడానికి వచ్చు అభ్యర్థికి సంబంధించి 3 వాహనాలు మాత్రమే అనుమతించబడునని, మిగతా వాహనాలు 100 మీటర్ల దూరంలో ఉండాలని ఆయన అన్నారు. రిటర్నింగ్ అధికారి చాంబర్ లో ఒకేసారి ఐదుగురికి మాత్రమే అనుమతి ఉందని ఆయన తెలిపారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల అభ్యర్థులకు ఒక ప్రపోజర్, గుర్తింపు పొందని పార్టీలు, స్వతంత్ర అభ్యర్థులకు 10 మంది ప్రపోజర్లు ఉండాలన్నారు. ప్రపోజర్లు పార్లమెంట్ నియోజకవర్గంలో ఓటుహక్కు కలిగి ఉండాలని ఆయన అన్నారు. బ్యాలెట్ పేపర్ లో ముద్రణకు చిహ్నాలు ఎన్నికల సంఘం నుండి వస్తాయని, ఫోటోల విషయంలో అభ్యర్థులు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఈ నెల 26న అదే ఛాంబర్‌లో స్క్రూటిని ప్రక్రియ చేపట్టబడుతుందని ఆయన తెలిపారు. ఈ నెల 29 వరకు ఉపసంహరణ కు గడువు వున్నట్లు ఆయన అన్నారు. అభ్యర్థులకు కలెక్టరేట్ లో సహాయక కేంద్రాన్ని ఏర్పాటుచేసి, లేటెస్ట్ నామినేషన్ పత్రం ప్రింట్, అఫిడవిట్ పత్రాలను అందుబాటులో ఉంచినట్లు, దీనిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. నామినేషన్ ఫారం-2ఏలో, అఫిడవిట్ ఫారం-26లో సమర్పించాలన్నారు. అఫిడవిట్‌లో అన్నికాలమ్‌లు పూర్తి చేయాలన్నారు. అభ్యర్థులు ఎన్నికల ఖర్చు విషయమై తాజా బ్యాంక్ ఖాతాలు

మిగతా 2లో

# మక్తల్‌లో విస్తృతంగా పర్యటించిన కలెక్టర్







**మక్తల్, మేజర్ న్యూస్:** మక్తల్ మండలంలో మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష స్థానిక సంస్థల జిల్లా అద నపు కలెక్టర్ మయాంక్ మిట్టల్, అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ గరిమా తో కలిసి విస్తృతంగా పర్యటించారు. ముందుగా మక్తల్ మండలంలోని చిట్యాల గ్రామంలో కొనసాగుతున్న ఉపాధి హామీ పనులను పరిశీలించారు. ఉపాధి హామీ పనికి వచ్చిన వారి పేర్లను మస్టర్ల లో నమోదు చేయాలని సూచించారు. మొత్తం 179 మంది ఉపాధి పనికి వచ్చిన్నట్లు అక్కడి సిబ్బంది కలెక్టర్ కు తెలిపారు. అనంతరం కలెక్టర్ పారేవుల వద్ద గల ఇంటెక్ వెల్ ను పరిశీలించారు. ప్రస్తుత వేసవి కాలంలో నీటి ఎద్దడి తలెత్తకుండా ఇంటెక్ వెల్ వద్ద అదనంగా ఏమైనా మోటార్లు బిగించాల్సిన అవసరం ఉందా అని మిషన్ భగీరథ అధికారులను అడిగారు. స్పందించిన మిషన్ భగీరథ అధికారులు ఇంటెక్ వెల్ వద్ద ఒక మోటారు పని చేస్తుందని, మరో మోటారు బిగుస్తున్న మని, అదనంగా ఇంకో మోటారు అమర్చుతామని కలెక్టరు కు తెలిపారు. అయితే కలెక్టర్ నేరుగా నది అంచుకు వెళ్లి అక్కడ ఉన్న మోటారును , నీటి పంపింగ్ తీరును పరిశీలించారు. నదీ నీటి మట్టం తగ్గితే ఎలాంటి చర్యలు తీసుకోవాలనే దానిపై ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. తర్వాత పారేవుల గేట్ వద్ద గల 10 ఏం ఎల్ డి

మిగతా 2లో

# త్రాగు నీరు సరఫరా సక్రమంగా జరిగేల చర్యలు తీసుకోవాలి

## - జిల్లా కలెక్టర్ బి.ఎం సంతోష్



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** జిల్లాలోని అన్ని మున్సిపాలిటీ పరిధిలో త్రాగు నీరు సరఫరా సక్రమంగా జరిగేల చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బి.ఎం సంతోష్ సంబంధిత అధికారులకు ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ కార్యాలాయములోని కాన్ఫరెన్స్ హాలులో త్రాగు నీటి సరఫరాపై మున్సిపల్ కమిషనర్లు, మిషన్ భగీరథ ఈ.ఈ లు, డి ఈ లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వచ్చే రెండు మాసాలలో ప్రజలకు త్రాగునీటి ఇబ్బందులు రాకుండా అవసరమైన ముందస్తు ఏర్పాట్లు చేపట్టాలని సూచించారు. మున్సిపల్ అధికారులు అప్రమత్తంగా ఉంటూ,

మిగతా 2లో

# సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేసేలా ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తాం

- మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి
- హామీలను విస్మరించిన కాంగ్రెస్‌ను ఓడించాలి
- డా.ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్

**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హాయంలో ప్రారంభమైన సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేసేలా ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి, బీడు భూములకు సాగునీరు అందిస్తామని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా వనపర్తి జిల్లా ఖిల్లా ఘనపురంలోని పద్మశాలి భవన్ లో జరిగిన పార్టీ మండల స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. వనపర్తి జిల్లాను సస్యశ్యామలం చేసే గణప సముద్రం, బుద్దారం రిజర్వాయర్లను ప్రారంభించిన ఘనత కేసిఆర్ దేనన్నారు. ప్రాజెక్టులను పూర్తి చేయడంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి చిత్తశుద్ధి లేదన్నారు. ప్రాజెక్టు పనులు తక్షణమే పూర్తి చేసి, వచ్చే సీజన్ లో సాగునీరు అందించేలా ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామన్నారు. ఆరు గ్యారెంటీల పేరుతో కాంగ్రెస్ ప్రజలకు దొంగ హామీలు ఇచ్చి, అధికారంలోకి వచ్చిన తర్వాత హామీలను విస్మరించిందని అన్నారు. హామీలను విస్మరించిన కాంగ్రెస్‌నుఓడించాలి. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయడంలో విఫలమైందని నాగర్ కర్నూలు పార్లమెంట్ భారాస అభ్యర్థి డా.ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్ విమర్శించారు. రాష్ట్రంలో కరువు వచ్చి రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నా ప్రభుత్వ స్పందించడం లేదన్నారు. రైతులకు రెండు లక్షల రుణమాఫీ, రైతుబంధు,కళ్యాణ లక్ష్మి కింద ఆడ బిడ్డలకు తులం బంగారం ఇవ్వడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. స్థానికేతరుడైన కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి మల్లు రవి గతంలో ఎంపీ, ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహించి ఈ ప్రాంతానికి చేసిన అభివృద్ధి ఏమిటో చూపించాలని



మిగతా 2లో

సూర్య
www.suryaa.com
బుధవారం
17 ఏప్రిల్ 2024

## వామ్మో కల్వకుర్తా..!

(మొదటిపేజీ తరువాయి)

గురించి పత్రికల్లో వస్తున్న కథనాలు అధికారులు దృష్టికి వచ్చినప్పటికీ తమకేమీ పట్టనట్టుగా వ్యవహరించడం పట్ల పలు అనుమానాలకు దారి తీస్తుంది, అక్రమాలకు పాల్పడిన రియల్ వ్యాపారుల ఆగడాలు అధికారులు కట్టడి చేసేరా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అక్రమ వెంచర్లపై ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి సారించి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేసేలా ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తాం

(మొదటిపేజీ తరువాయి)

డిమాండ్ చేశారు. భారాస ఎంపీగా గెలిచి, కుమారుడు ఎంపీ టికెట్ కోసం పార్టీ మారిన పోతుగంటి రాములు వెనుకబడిన ప్రాంతాన్ని అభివృద్ధి చేయడంలో పూర్తిగా నిర్లక్ష్యం వహించారన్నారు. ఎంపీ రాములు ఐదేళ్లలో పార్లమెంటులో అడిగిన ప్రశ్నలు కేవలం ఆరు మాత్రమేనన్నారు. ఆయన కుమారుడిని ఈ ప్రాంతం ఎంపీగా గెలిపిస్తే ఏం అభివృద్ధి చేయగలరని ప్రశ్నించారు. అధికార పార్టీ నేతలు భారాస నాయకులను ఎన్ని ప్రలోభాలు పెట్టినా, బెదిరింపులకు పాల్పడినా రానున్న లోక్ సభ ఎన్నికల్లో కలిసికట్టుగా పనిచేసి పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్, నాగర్ కర్నూల్ పార్లమెంట్ సోషల్ మీడియా ఇంఛార్జి అభిలాష్ రావు, సీనియర్ నాయకులు ప్రత్యూష, స్థానిక ఎంపీపీ కృష్ణ నాయక్, జడ్పిటిసి సామ్య నాయక్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 18 నుండి నామినేషన్ల స్వీకరణ

(మొదటిపేజీ తరువాయి)

తెరవాలని, ఎన్నికల సంబంధ లావాదేవీలన్ని ఈ ఖాతా ద్వారానే జరపాలని ఆయన అన్నారు. అభ్యర్థి కి రూ. 25 వేలు సెక్యూరిటీ డిపాజిట్, ఎస్సి, ఎస్టీ అభ్యర్థులు అయితే, రూ. 12 వేల 5 వందలు సెక్యూరిటీ డిపాజిట్ చెల్లించాల్సి ఉంటుందని ఆయన తెలిపారు. అన్ని రకాల అనుమతుల కొరకు సువిధ సింగిల్ విండో ద్వారా దరఖాస్తులు చేయాలని, దరఖాస్తు 48 గంటల ముందస్తుగా చేయాలని ఆయన అన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఖచ్చితంగా పాటించాలన్నారు. నామినేషన్ స్వీకరణ చెక్ లిస్ట్ అందజేసి, దాని ప్రకారం సిద్ధం చేసుకోవాలని ఆయన తెలిపారు.జిల్లాలో ఎన్నికల నిర్వహణకు చేపట్టిన ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ వివరించారు.జిల్లాలో ఎం.సి.ఎం.సి కమిటీ ద్వారా ఎలక్ట్రానిక్ మీడియాలో, కేబుల్ ఛానళ్లలో, సోషల్ మీడియాలో రాజకీయ ప్రకటనల జారీకి ముందస్తు అనుమతి తీసుకోవాలని,ఎం.సి.ఎం.సి ధృవీకరణ తర్వాతనే ప్రకటనలు జారీ చేయాలని అన్నారు. కరపత్రాలు, పోస్టర్ల ముద్రణలో ఎన్నికల కమిషన్ జారీ చేసిన నిబంధనలు పాటించాలని, ప్రచురణకర్త, ప్రింటర్ పేరు ప్రచురించాలని అన్నారు. ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు 85 సంవత్సరం లు పై బడిన వృద్దులకు,పోలింగ్ కేంద్రంకు వెళ్ళలేని దివ్యాంగులకు హెూం ఓటింగ్ సౌకర్యం కల్పించినట్లు,హెూం ఓటింగ్ రూట్,గ్రామం వారీగా టీమ్ లను ఏర్పాటు చేసి పారదర్శకంగా పోస్టల్ బ్యాలెట్ జారీ చేయనున్నట్లు,రాజకీయపార్టీలకు సమాచారం అందించనున్నట్లు తెలిపారు. సాక్ష్యం ఆప్ ద్వారా వీల్ చైర్‌లు, వాలంటీర్‌లు ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు.సాక్ష్యం ఆప్ పై అవగాహన కలిగించాలని అన్నారు. సి.విజిల్ ఆప్ లో డబ్బు,మద్యం,ఉచిత వస్తువుల పంపిణీ పై పౌరులు పిర్యాదు చేయ వచ్చని,పిర్యాదు చేసిన వారి పేరు గోప్యంగా ఉంచడం జరుగుతుందని అన్నారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల కలెక్టర్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్,రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు,డి.అర్. ఓకె .వి.వి.రవి కుమార్,బి.జె.పి.నుండి ఏ.అంజయ్య,పి.రాజేంద్ర రెడ్డి,వి.పి. ఐ.(ఎం) ,నుండి బాల కిషన్, తదితరులు పాల్గొన్నారు.

## త్రాగు నీరు సరఫరా సక్రమంగా జరిగేల చర్యలు తీసుకోవాలి

(మొదటిపేజీ తరువాయి)

నీటి సరఫరాలో అంతరాయం కలగకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తు ఉండాలని అన్నారు. ప్రతి వార్డులో ప్రతి ఇంటికి మిషన్ భగీరథ నీరు సరఫరా అయ్యే విధంగా చూడాలని, అవసరం మేరకు స్థానికంగా ఉన్న హ్యాండ్ పంపులు, బోర్వెల్ మోటార్లకు మరమ్మతులు చేయించి అట్టి నీటిని వినియోగించుకునే విధంగా చర్యలు చేపట్టి త్రాగునీటికి ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. ఈ సందర్భంగా ఇప్పటి వరకు సమ్మర్ యాక్షన్ ప్లాన్ పై చేపట్టిన పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. మిషన్ భగీరథ బల్క్ వాటర్ అవసరం మేరకు సరఫరా చేయాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్ , ఈ.ఈ గ్రిడ్ భీమేశ్వర్ రావు, మున్సిపల్ కమిషనర్లు, డి.ఈలు, ఈ.ఈ.లు తదితరులు పాల్గొనారు.

## మార్కెట్‌ను త్వరగా పూర్తి చేయాలి - ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

**మహబూబ్ నగర్, మేజార్ న్యూస్:** త్వరితగతిన మార్కెట్ పనులను పూర్తి చేయాలని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి గుత్తేదారు ను ఆదేశించారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని వెజ్ నాన్ వెజ్ మార్కెట్ లో జరుగుతున్న పనులను ఆయన పరిశీలించారు. త్వరగా మార్కెట్ ను వినియోగం లోకి తీసుకుని వస్తే రైతులకు, వినియోగదారులకు, వాహనదారులకు కూడా ఇబ్బందులు తొలగుతాయి అని చెప్పారు. కాబట్టి త్వరితగతిన పనులు పూర్తి చేయాలని ఎమ్మెల్యే గుత్తేదారు ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మారేపల్లి సురేందర్ రెడ్డి, బుద్దారం సుధాకర్ రెడ్డి, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గెలుపే ధ్యేయంగా పనిచేద్దాం : మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్



**వెల్దండ మేజర్‌న్యూస్:** నాగర్‌కర్నూల్ పార్లమెంటు నియోజకవర్గంలో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గెలుపే ధ్యేయంగా కార్యకర్తలందరం పనిచేద్దామని మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రం సమీపంలో నీ కే ఎల్ ఆర్ గార్డెన్ లో పార్టీ నాయకులతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ మాట్లడుతూ. 18 న నాగర్ కర్నూలు పార్లమెంటు నియోజకవర్గ ఎన్నికల సన్నాహక సమావేశానికి బీ ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హాజరవుతారని ఆయన తెలిపారు. 6000 వేల మంది తో నియోజకవర్గంలో నీ 7 మండలాల, రెండు మున్సిపాలిటీ నుండి పెద్ద ఎత్తున కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల లో కాంగ్రెస్ పార్టీ నాయకులు అబద్ధపు ప్రచారాలు, హామీలతో గద్దెనెక్కి తెలంగాణ రాష్ట్రం ప్రజల ను నట్టేట ముంచారని ఆయన ఆరోపించారు. గడిచిన 3 నెలలో ఏ ఒక్క హామీని నెరవేర్చలేదని ఆయన అన్నారు. ప్రధానంగా రైతులకు తీరని అన్యాయం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రజలు ఇప్పటికే కాంగ్రెస్ పాలన పై అసహణ వ్యక్తం చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. పార్టీ మారుతున్నారని అసత్య ఆరోపణలు చేయడం సరికాదని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. జూన్ లో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించే దమ్ము ,దేర్యం ఉండాని ఆయన సీఎం రేవంత్ రెడ్డి నీ ప్రశ్నించారు. బీసీ ఘణ న చేయకుండా ఎన్నికలను ఎలా నిర్వహిస్తారని ప్రశ్నించారు. పార్లమెంటు ఎన్నికల తర్వాత కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం కూలిపోతుందని జైపాల్ యాదవ్ జోస్యం చెప్పారు. ప్రభుత్వ సంక్షేమం అందరికీ చేరేలా చేయాలని సూచించారు. కేసీఆర్ చేసిన అభివృద్ధి, అందరికీ అందించిన సంక్షేమ పథకాలే పార్లమెంటు ఎన్నికల్లో బీఆర్ఎస్ లో గెలిపిస్తాయన్నారు. ఈ సమావేశంలో జెడ్పిటీసీ విజిత రెడ్డి, మున్సిపాలిటీ చైర్మన్ సత్యం, నిరంజన్, మనోహర్ రెడ్డి, గోవర్ధన్, భాస్కర్ రావు, నరసింహ, యాదగిరి, శ్రీనివాస్, తనీష్ యాదవ్, కొండల్ యాదవ్ ,శేఖర్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ నిర్మాణాలు చేపడితే చర్యలు తప్పవు : టౌన్ ప్లానింగ్ అధికారి విజయ్ కుమార్





**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి మున్సిపాలిటీలో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమ నిర్మాణాలు చేపడితే చర్యలు తప్పవని టౌన్‌ప్లానింగ్ అధికారి విజయ్ కుమార్ హెచ్చరిం చారు. మంగళవారం పట్టణంలోని హైదరాబాద్ రోడ్డు గల జింజర హెూటల్ పక్కన ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మాణం చేసిన కెబిఎన్ ఫంక్షన్ హాల్, దాని పక్కన నిర్మిస్తున్న హెూటల్ ను టౌన్ ప్లానింగ్ అసిస్టెంట్లతో కలిసి పరిశీలించి, వాటికి కొలతలు చేశారు, ఫంక్షన్ హాల్ కు 35 లక్షల 14 వేలు, హెూటల్ కు 7 లక్షల 77 వేల పెనాల్టీ వేయడం జరిగిందన్నారు, దానికి సంబంధించి నోటీసు లు జారీ చేస్తామని పేర్కొన్నారు, పెనాల్టీ డబ్బులు చెల్లించేందుకు సంబంధిత యజమానులకు వారం రోజులు గడువు ఇచ్చినట్లు టౌన్ ప్లానింగ్ అధికారి విజయ్ కుమార్ తెలిపారు, హెూటల్ నిర్మాణ పనులు నిలిపివేయడం జరిగిందని, అనుమతులు తీసుకున్న తర్వాతనే నిర్మాణ పనులు చేపట్టాలని టౌన్ ప్లానింగ్ అధికారి విజయ్ కుమార్ పేర్కొన్నారు, పట్టణంలో అనుమతులు లేకుండా కట్టడాలు చేపడితే ఉపేక్షించేది లేదన్నారు, అనుమతులతోనే నిర్మాణాలు చేపట్టాలని పట్టణ ప్రజలకు సూచించారు, అదేవిధంగా పట్టణంలోని సర్వేనెంబర్ 54/ఎ లో మున్సిపాలిటీ కి సంబంధించిన 14 వందల గజాల స్థలంలో ప్లాట్లుగా చేసి ఓ కౌన్సిలర్ భర్త ఆక్రమించుకున్న విషయం తెలిసిందే, ఆ వెంచర్ ప్లాట్ల రాళ్ల తొలగింపు గురించి టౌన్ ప్లానింగ్ అధికారి విజయ్ కుమార్ ను చరవానిలో వివరణ అడగగా జెసిబి ఇవ్వడం లేదని, ఆ వెంచర్ ను డిస్టర్బ్ చేయొద్దని, అనివార్య కారణాలవల్ల ప్లాట్ల రాళ్లను తొలగించలేకపోతున్నామని పొంతన లేని సమాధానాలు చెపుతూ దాటవేస్తున్నారు, అక్రమ కు గురైందని మున్సిపల్ అధికారులు గుర్తించినప్పటికీ చర్యలు తీసుకోవడంలో వెనుకంజ వేయడం మతలబ్ ఏంటనే చర్చ జరుగుతుంది, మున్సిపల్ అధికారుల తీరు పట్ల పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి, సదర్ వెంచర్లో అక్రమదారుడితో అధికారులు కుమ్మక్కవ్వడంతోనే ప్లాట్ల రాళ్లు తొలగించడం లేదని ఆరోపణలు వస్తున్నాయి, కొత్త ప్రభుత్వ నియమ నిబంధనలను పాటించకపోవడం, కొందరు అధికారులు తేరుకోక గత ప్రభుత్వమే ఉందనే భ్రమలోనే పని చేస్తున్నారని తెలుస్తోంది, గత ప్రభుత్వ అక్రమాలకు వత్తాసు పలికిన అధికారులు ప్రభుత్వ ఆస్తులను కాపాడడంలో విఫలమయ్యారని చెప్పవచ్చు, ఆయన వెంట వెంట టౌన్ ప్లానింగ్ అసిస్టెంట్స్ శ్రీకాంత్, యాదగిరి, సురేష్ తదితరులు ఉన్నారు.

## బీజేపీకి ఓటు వేసి భరత్ ప్రసాద్‌ను గెలిపించాలి - జిల్లా పరిషత్ చైర్మన్ లోక్‌నాథ్ రెడ్డి



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** పార్లమెంట్ ఎన్నికలలో బిజెపికి ఓటు వేసి భరత్ ప్రసాద్ ఎంపీగా గెలిపించాలని జిల్లా పరిషత్ చైర్మన్ లోక్‌నాథ్ రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం పట్టణ బిజెపి అధ్యక్షులు బచ్చురాం అధ్యక్షతన ఏర్పాటు చేసిన బిజెపి కార్యకర్తల విస్తృత సాయి సమావేశానికి ఆయన ముఖ్య అతిథులుగా జిల్లా పరిషత్ చైర్మన్ లోక్‌నాథ్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు నారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... ప్రపంచం మొత్తం విశ్వ గురువు పిలవబడే నరేంద్ర మోడీ గారు మూడోసారి ప్రధానమంత్రి అవుతారన్నారు . ఉద్యోగ అవకాశాలు వస్తాయని, మన దేశం పైకి టెర్రరిస్టులు ఇతర దేశాల అక్రమ చొరబాటుదారులు మన దేశంలోకి రావాలని ఆలోచన చేస్తేనే సగం భయపడే స్థాయికి నరేంద్ర మోడీ మన దేశ భద్రతను అంతలా పటిష్టం చేశారన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న చిన్న సన్నకారు రైతులకు ఆర్థిక సాయం అందించేందుకు సంవత్సరానికి 6000 రూపాయలు నేరుగా రైతుల ఖాతాల్లో వేస్తున్నారని వారు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రామన్ గౌడ్ పార్లమెంట్ ప్రవీణ్ గారు అసెంబ్లీ కన్వీనర్ శ్రీనివాస్ గౌడ్ రాష్ట్ర ఓబీసీ మోర్చా నాయకులు శ్రీశైలం , జిల్లా ఉపాధ్యక్షులు కుమారస్వామి, సుమిత్రమ్మ, పట్టణ ప్రధాన కార్యదర్శి రాయన్న, ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొమ్మ శామ్యూల్, జిల్లా అధ్యక్షులు రాజశేఖర్, జిల్లా ఐటీ సెల్ కన్వీన ర్ విజయ్ కుమార్, మహిళా మోర్చా మాజీ జిల్లా అధ్యక్షురాలు కల్పన, పద్మమ్మ, వనపర్తి పట్టణ బూతు అధ్యక్షులు ఇన్చార్జిలు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మక్తల్‌లో విస్తృతంగా పర్యటించిన కలెక్టర్

(మొదటిపేజీ తరువాయి)

ఫిల్టర్ బెడ్ ను కలెక్టర్ పరిశీలించారు. రోజుకు ఇంటెక్ వెల్ నుంచి ఫిల్టర్ బెడ్ కి ఎన్ని ఏం ఎల్ డి నీరు పంపింగ్ అవుతుంది? ఎన్ని ఏం ఎల్ డి నీటిని శుద్ధి చేస్తున్నారని కలెక్టర్ మిషన్ భగీరథ అధికారులని అడిగి తెలుసుకున్నారు. ఫిల్టర్ బెడ్ వద్ద నీటిని శుద్ధి చేసే ప్రక్రియను కలెక్టర్ ,అదనపు కలెక్టర్, ట్రైనీ కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. రోజుకి ఎన్ని ఏం ఎల్ డి నీరు శుద్ధి జరుగుతుందని స్వయంగా కలెక్టర్ నీటి శుద్ధి చేసే ప్రక్రియను పరిశీలించారు. అనంతరం ఆయన మక్తల్ సమీపంలోని అమ్మ రైస్ మిల్లును తనిఖీ చేసి సిఎంఆర్ డెలివరీని వేగవంతం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. చివరగా కలెక్టర్ మక్తల్ నియోజకవర్గ కేంద్రంలోని ప్రభుత్వ సివిల్ ఆస్పత్రిని తనిఖీ చేసి ఆస్పత్రి వైద్య సిబ్బందితో అరగంట పాటు సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో కలెక్టర్ మాట్లాడుతూ... మక్తల్ సివిల్ ఆస్పత్రిలో వైద్యులు అందుబాటులో ఉండడం లేదని ఫిర్యాదులు తన దృష్టికి వచ్చాయని చెప్పారు. ఆస్పత్రిలో కాన్పుల సంఖ్య పెంచాలని సూచించారు. కొత్తగా వచ్చిన స్టాఫ్ నర్సులలో నెలకు ఐదు మందిని నారాయణపేట జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి పంపించి శిక్షణ ఇప్పించాలని జిల్లా ఆస్పత్రి సూపర్డెంట్ డాక్టర్ రంజిత్ కుమార్ ను ఆదేశించారు. అలాగే మక్తల్ ఆస్పత్రిలో కొత్తగా చేరిన నర్సులను సిఫ్ట్ ల వారిగా జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి పంపించి శిక్షణ ఇప్పించాలన్నారు. మక్తల్ సివిల్ ఆస్పత్రిలో ఎంతమంది వైద్యులు ఉన్నారని, ఇంకెంతమంది వైద్యుల అవసరమో చెప్పాలని జిల్లా ఆస్పత్రి సూపర్డెంట్ కు సూచించారు. మక్తల్ సివిల్భహాస్పిటల్ లో రోజుకు ఎన్ని ప్రసవాలు జరుగుతున్నాయని ? ప్రైవేట్ ఆస్పత్రిలో ఎన్ని ప్రసవాలు జరుగుతున్నాయని సంబంధిత అధికారులను ప్రశ్నించారు. ఆసుపత్రికి వచ్చే రోగులు ,గర్భిణీల పట్ల దురుసుగా ప్రవర్తించవద్దని అక్కడి నర్సులకు కలెక్టర్ సూచించారు. మక్తల్ ఆస్పత్రిలో అనస్తేషియాను అందుబాటులో ఉండేందుకు తాను ప్రయత్నిస్తానని కలెక్టర్ తెలిపారు. మక్తల్ ఆస్పత్రిలో ఉన్న ఆప్తమాలజిస్ట్ ను డిప్యూటేషన్ పై నారాయణపేట జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకు వచ్చి ఆర్ బి ఎస్ కే ద్వారా విద్యార్థులకు వైద్య సేవలు అందేలా చూస్తానని కలెక్టర్ తెలిపారు. ఈ డిడి నమోదును పటిష్టంగా చేయాలని చెప్పారు. ఆస్పత్రిలో ఒక హెడ్ నర్స్ ను నియమించి, ఈడిడి నమోదును ట్రాక్ చేయాలని ఆదేశించారు. ఆస్పత్రి వైద్య సిబ్బంది విన్నవించిన విద్యుత్ కనెక్షన్లు, తాగునీటి సమస్య ను తీర్చేందుకు అవసరమైన ప్రతిపాదన సిద్ధం చేసి తనకు పంపించాలన్నారు. మక్తల్ ఆస్పత్రిలో ఏవైనా మందుల కొరత ఉందా అని అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రిలో 24 గంటల పాటు వైద్యులు అందుబాటులో ఉండాలని ఆయన ఆదేశించారు. మక్తల్ ఆస్పత్రికి అవసరమైన అనస్థీషియా, ఇతర వైద్యులను నియమించేందుకు ప్రయత్నిస్తానని కలెక్టర్ తెలిపారు.

## అగ్ని ప్రమాదాలపై అవగాహన



**జడ్చర్ల మేజర్ న్యూస్ :** జడ్చర్ల మున్సిపల్ పరిధిలోని పద్మావతి కాలనీ 24వ వార్డులో అగ్ని ప్రమాద నివారణకు పాటించవలసిన పద్ధతులు ఎస్సై శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏప్రిల్ 14 నుంచి 20వరకు జరుగుతున్న అగ్నిమాపక వారోత్సవాల సందర్భంగా ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ప్రధానంగా ఎల్ పి జి సిలిండర్ వల్ల అగ్ని ప్రమాదం జరిగినప్పుడు ఎలాంటి నివారణ చర్యలు తీసుకోవాలో సదస్సులో వివరిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో 24వ వార్డు కౌన్సిలర్ ప్రశాంత్ రెడ్డి, బిజెపి జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు సాహితి రెడ్డి, కాలనీవాసులు చెన్నయ్య, బాట్ల శ్రీను, భాస్కరాచారి, మల్లేష్, శేఖర్, రేఖ, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎస్ఏ 2 పరీక్ష నిర్వహణను పరిశీలించిన ఏఎంఓ దుంకుడు శ్రీనివాస్



**పాలమూరు మేజర్‌న్యూస్:** జిల్లాకేంద్రంలోని రెయిన్బోఅపెక్స్ పాఠశాలలో కొనసాగుతున్న సంగ్రహణాత్మక మూల్యాంకనం 2 పరీక్షల నిర్వహణను ఏఎంఓ దుంకుడు శ్రీనివాస్ మంగళవారం పరిశీలించారు. సిసిఈ మార్కులన్నీ ఐఎస్ఎంఎస్ పోర్టల్‌లో పేపర్లో కరెక్షన్ తర్వాత నమోదు చేయాలని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు సూచించారు. ప్రతి విద్యార్థి పరీక్ష ఫలితాలను సిసిఈ రూపంలో చివరి పని దినం రోజు ఆన్లైన్ ప్రోగ్రెస్ కార్డు ఇవ్వాలని తెలిపారు. కార్యక్రమంలో సిఆర్పిలు శ్రీనివాస్, వరలక్ష్మి పాల్గొన్నారు.

## నూతన మున్సిపల్ చైర్మన్ మహేష్ కు ఘన సన్మానం



**వనపర్తి టౌన్, మేజర్‌న్యూస్:** ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ఆర్గనైజేషన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వనపర్తి మున్సిపల్ నూతన చైర్మన్‌గా ఎన్నికైన సందర్భంగా పుట్టపాక మహేష్ ను వారి ఛాంబర్ లో మర్యాదపూర్వకంగా కలిసి శు భాకాంక్షలు తెలిపి, శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సంస్థకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జిటి శ్యామ్, జిల్లా అధ్యక్షులు విశ్వం బాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి గద్వాల ఆంజనేయులు పాల్గొన్నారు.

## వంశీచంద్ రెడ్డి నామినేషన్ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

### - బాలానగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మామిడి గుట్ట శంకర్ నాయక్



**బాలానగర్ మేజర్ న్యూస్ :** కాంగ్రెస్ పార్టీ పాల మూరు పార్లమెంటు అభ్యర్థి చల్ల వంశీచంద్ రెడ్డి నామినేషన్ కార్యక్రమాన్ని జయప్రదం చేయడానికి బాలనగర్ మండలంలోని అన్ని గ్రామాల కాంగ్రెస్ పార్టీ అభిమానులు కార్యకర్తలు, నాయకులు, ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని జయప్రదం చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మామిడి గుట్ట శంకర్ నాయక్ పిలుపునిచ్చారు. ఈ నామినేషన్ ప్రక్రియ కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉదయం 8:00 గంటలకు హెలికాప్టర్ లో జడ్చెర్ల కి వస్తున్నారని తెలిపారు. బాలానగర్ మండలం లోని 37 గ్రామ పంచాయతిలో ప్రతి భూత్ నుండి ప్రజలు ప్రజలు భారీ ఎత్తున తరలి రావాలని ఆయన కోరారు.

# బీజేపీ ఎంపీ అభ్యర్థి భరత్ కుమార్ గెలిపించ్లని ఇంటి ఇంటి ప్రచారం



**అమ్రాబాద్ మేజర్ న్యూస్ :** అమ్రాబాద్ మండలం మున్ననూరు వెంకటేశ్వర్ల భావి కుమ్మరోని పల్లి గ్రామాలలో భారతీయ జనతా పార్టీ అభ్యర్థి పోతుగంటి భరత్ ప్రసాద్‌కి కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి నాగర్ కర్నూల్ పార్లమెంటు ఎంపీ సీటు బిజెపి నీ గెలిపించి నరేంద్ర మోడీ గారికి కానుకగా ఇవ్వాలని విస్తృతంగా ప్రచారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గంగిశెట్టి నాగరాజు మాట్లాడుతూ మన ప్రధాని నరేంద్ర మోడీ 10 సంవత్సరాల పరిపాలనలో ప్రపంచ దేశాలు గర్వించదగా విధంగా కరోనా సమయము నుండి దేశవ్యాప్తంగా ఉచితంగా బియ్యాన్ని అందిస్తూ బిజెపి తోనే అభివృద్ధి సాధ్యమన్నారు ఆయుష్మాన్ భారత్ పథకం ద్వారా ఐదు లక్షల వరకు ఉచిత చికిత్స అందిస్తున్నటువంటి నాయకుడు నరేంద్ర మోడీ మన తెలంగాణ రాష్ట్రంలో జాతీయ రహదారుల నిర్మాణానికి వేల కోట్ల రూపాయలు అందించినటువంటి ప్రభుత్వం నరేంద్ర మోడీ గారి ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం రాగానే 100 రోజుల్లో ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేస్తానని తెలంగాణ ప్రజలను మోసం చేసినటువంటి ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం ఈ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలంటే నరేంద్ర మోడీ కి కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి నాగర్కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి పోతుగంటి భరత్ ప్రసాద్ గారిని భారీ మెజార్టీతో గెలిపిస్తామని ప్రజలే కోరుకుంటున్నారు ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు ఎలిజాల శ్రీను బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి రామోజీ అమ్రాబాద్ పదర మండల అధ్యక్షులు గోలి రాజు కొయ్యల మల్లేష్ మాదిగ వల్య నాయక్ శాంతి బాలకృష్ణ పెరుముల ప్రసాద్ పగిడి పాల అనిల్ గణేష్ నాగరాజు శివ రాజు తదితరులు పాల్గొన్నారుఅమ్రాబాద్ మండలం మున్ననూ

# ప్రజాస్వామ్య ప్రమాదకారి బీజేపీని గెలవనివ్వం

### - లౌకిక పార్టీ కాంగ్రెస్‌కు సిపిఐఎం మద్దతు - సిపిఐఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సాగర్






**పాలమూరు మేజర్ న్యూస్ :** లౌకిక విలువలను తుంగలో తొక్కి రాజ్యాంగ హక్కులను కాలరాస్తున్న ప్రజాస్వామ్య ప్రమాధికారి బిజెపిని ఎట్టి పరిస్థితుల్లో గెలవనివ్వబోమని సిపిఐఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తీగల సాగర్ అన్నారు. బిజెపి అధికారంలోకి వచ్చాక ప్రజల తరఫున పనిచేస్తున్న వారిపై నిర్బంధం ప్రయోగించి దుర్మార్గంగా వ్యవహరిస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. పార్లమెంట్ ఎన్నికల్లో మతోన్మాద బీజేపీ ని ఓడించి లౌకిక, ప్రజాస్వామ్యన్ని, రాజ్యాంగాన్ని కాపాడు కుందామనే నినాదంతో జిల్లా కేంద్రం లోని సాయి కృష్ణ ఫంక్షన్ హాల్లో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పద్మ అధ్యక్షతన మంగళవారం జరిగిన ఎన్నికల సభలో ఆయన ముఖ్య వక్తగా పాల్గొని ప్రసంగించారు. బిజెపి ఎన్నికల ముందు ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చలేదన్నారు. బిజెపి అధికారంలో ప్రజాస్వామ్య వాదుల అరెస్ట్‌లు, ప్రశ్నించిన మీడియాపై దాడులు పెరిగాయన్నారు. దళితులు గిరిజనులపై హత్యలు అత్యాచారాలు పెరిగాయని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యా కార్పొరేటీకరణ,కాషాయీకరణ చేసేందుకే విద్యా రంగానికి కేవలం 0.6 నిధులు కేటాయించి చేతులు దులుపుకుందన్నారు. ప్రభుత్వ విద్యారంగాన్ని నిర్వీర్యం చేసి మతోన్మాద చర్యలకు తెగబడుతుందన్నారు. కార్మిక రైతాంగ వ్యతిరేక విధానాల వల్లనే తెలంగాణలోని 4 సీట్లతో పాటు దేశంలో అన్ని చోట్ల బీజేపీ ఓడిపోతుందని వివరించారు. మతం పేరు తో ప్రజల మధ్య చిచ్చు పెట్టె బీజేపీని అధికారం నుండి దించి వేయాలన్నారు. ఇండియా కూటమి లో ఉన్నప్పటికీ కొన్నేళ్లపాటు బలంగా ఉన్న భువనగిరి లో మాత్రమే పోటీ చేసి మిగతా 16 స్థానాలో కాంగ్రెస్ కు మద్దతు ఇచ్చేందుకు తమ పార్టీ నిర్ణయం తీసుకుందన్నారు. లౌకిక పార్టీ కాంగ్రెస్ను గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించేందుకు శాఖ లు, ప్రజా సంఘాలు, నాయకులు కార్యకర్తలు పూర్తి స్థాయిలో పని చేయాలని సూచించారు. అధికారం లో ఎవరున్నా ప్రజల తరుపున పోరాటం చేసేందుకు వెనకడుగు వేయమన్నారు. ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన 6 గ్యారంటీల అమలయ్యేదాకా పోరాటం చేస్తామన్నారు. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో వామ పక్షాలు, సీపీఐ ఎం బలం పెరుగు తుందని ఆశభావం వ్యక్తం చేశారు. రానున్న స్థానిక సంస్థ ల ఎన్నికలకు సిద్ధం కావాలని పిలుపు ఇచ్చారు. సీపీఐఎం జిల్లా కార్యదర్శి ఏ. రాములు మాట్లాడుతూ దేశం లో ఒకే దేశం, ఒకే మతం పేరుతో ప్రజాస్వామ్య లౌకిక విధానాలకు తుట్లు పొడిచే బిజెపి దుర్మార్గ సంస్కృతిని ప్రజలు గుర్తించి తగిన బుద్ధి చెప్పాలన్నారు. 70 శాతం పైగా దేశ సంపద ను కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టి పేదరిక నివారణ, ఉపాధి కల్పనలో బీజేపీ ప్రభుత్వం పచ్చి అబద్దాలు చెబుతుందన్నారు.డిజిల్, పెట్రోల్, గ్యాస్ ధరలు పెంచి ప్రజల ను మోసగించిన బీజేపీ ని ఓడించాలని కోరారు. బీజేపీ పాలన లో ప్రభుత్వ రంగాలు మూత పడ్డాయని, పని గంటలు పెంచి కార్మికుల నడ్డి విరుస్తున్నారని, రైతు కూలీల వ్యతిరేక చట్టాలు చేస్తుందని సిపిఎం సీనియర్ నాయకులు కిల్లే గోపాల్ విమర్శించారు. కార్యక్రమం లో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చంద్రకాంత్, నాయకులు శ్రీనివాసులు, జగన్, లక్ష్మణ్, కడియాల మోహన్, రాజ్ కుమార్ పాల్గొన్నారు.

## మండలానికి తిరిపోయిన 33 కెవి విద్యుత్ సరఫరా సమస్య, విద్యుత్ ఏఈ శ్రీశైలంకు అభినందనల వెల్లువ



**రేవల్లి మేజర్ న్యూస్ :** వనపర్తి ప్రధాన విద్యుత్ కేంద్రం నుండి రేవల్లి మండలనికి విద్యుత్ సరఫరా చేసే రేవల్లి 33 కె వి ఫీడర్ కు గత కొన్నేళ్లుగా యూజీ(అంతర్గత) కేబుల్ సమస్య ఉన్నది, దాని వల్ల విద్యుత్ సరఫరా లో నిరంతర పలు సమస్యలు ఏర్పడి విద్యుత్ సరఫరా నిలిచిపవడం జరుగుతూ ఉండేది.గతంలో పని చేసిన అధికారులు ఎవరు కూడా పట్టించుకున్న దాఖలాలు లేవని,ప్రస్తుతం ఉన్న రేవల్లి విద్యుత్ ఏ ఈ శ్రీశైలం తీవ్రంగా శ్రమించి పై స్థాయి అధికారులు ఒప్పించి సమస్య పరిష్కారం కోసం చొరవ తీసుకుని సోమవారం ఓవర్ హెడ్(బహిరంగా స్తంభాల వెంట) కొత్త లైన్ వేయడం జరిగింది.ఈ లైన్ వేయడం వల్ల గత పదేళ్లుగా ఉన్న సమస్య తీరిపోయింది అని అయింది.ఇప్పుడు మండలానికి మెరుగైన విద్యుత్ సరఫరాకు ఎలాంటి అంతరాయం, అవంతరాలు లేకుండా అయ్యాయని, రేవల్లి విద్యుత్ ఏ ఈ శ్రీశైలం తెలిపారు. ఈ ఆయన మాట్లాడుతూ సమస్య పరిష్కారం కోసం సహకరించినటువంటి పై స్థాయి అధికారులు ఎస్సీ, డిఈ, ఏడిఈలకు కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా తమ వంతు బాధ్యతగా సహకరించినటువంటి విద్యుత్ సిబ్బంది అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. అడిగిందే తడవుగా సహకరించినటువంటి రామస్వామి కాంట్రాక్టర్, పట్టువదలని విక్రమార్కుడిలా పనిచేస్తున్నటు వంటి రేవల్లి మండల ఎల్ఐ డేవిడ్, గత రెండు రోజులుగా సహకరించినటువంటి రేవల్లి మండల సబ్ ఇంజనీర్ నరసింహ కి ధన్యవాదాలు తెలిపారు.ఎన్నో ఏళ్లుగా ఉన్న విద్యుత్ సమస్యను తీర్చుటకు శ్రమించిన ఏ ఈ శ్రీశైలం ను కూడా అధికారులు,మండల ప్రజాప్రతినిధులు పలువురు అభినందించారు.

# పాఠశాలలకు అవసరమైన మౌలిక సౌకర్యాలను కల్పించాలి



**ఇటిక్యాల మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా ఎర్రవల్లి మండల కేంద్రంలోని ఎస్ఎస్ ఆడిటోరియం నందు మంగళవారం ప్రధానోపాధ్యాయులు మరియు గ్రామ మహిళా సంఘ అధ్యక్షుల శిక్షణ సమావేశంలో మండల అభివృద్ధి అధికారి ఆజార్ మొహినుద్దీన్ మాట్లాడుతూ గ్రామ సంఘ అధ్యక్షులు అందరూ కూడా పాఠశాలలకు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలకు చైర్పర్సన్లుగా ప్రధానోపాధ్యాయులు మెంబర్ కన్వీనర్ గా ఉంటారు పాఠశాలకు అవసరమైన మౌలిక సౌకర్యాలను కల్పిస్తూ పాఠశాల లో విద్యార్థుల సంఖ్యను పెంచాలని నిర్దేశించారు అంతేకాక పాఠశాలలో జరుగు వివిధ కార్యక్రమాలను ప్రధానోపాధ్యాయులు మరియు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్ పర్సన్ ఇరువురు కూడా పాల్గొని పాఠశాలను విద్యాపరంగా అభివృద్ధి పరచాలని అంతేగాక శ్రేష్టమైన మరియు రుచికరమైన మధ్యాహ్న భోజనం విద్యార్థులకు అందించడానికి తగు చర్య తీసుకోవాలని ఆదేశించారు పాఠశాలలో విద్యార్థుల హాజరు పెంచాలని సూచించారు. ఈ సమావేశంలో మండల విద్యాధికారి రాజు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు అమీర్ భాష ఉదయ్ కిరణ్ ప్రధానోపాధ్యాయులు ప్రాథమిక పాఠశాల కొండేరు, కుమార్ మండల గ్రామ మహిళా అధ్యక్షురాలు మండల ప్రధాన ఉపాధ్యాయులు మరియు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల చైర్ పర్సన్లు హాజరయ్యారు.

## ఆకస్మిక తనిఖీ చేసిన ఎంపీడీవో



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి మండల పరిధి లోని తోటపల్లి, ఎల్లికట్ట గ్రామ పంచాయితీలను మంగళ వారం ఎంపీడీవో వెంకట్రాములు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆయా గ్రామాల రికార్డులను పరిశీలించారు, పెంచిన మొక్కలను, ఇంకుడు గుంతలను, చలివేంద్రాన్ని చూసి పంచాయితీ కార్యదర్శులను అభినందించారు, గ్రామాలలో జరుగుతున్న పారిశుద్ధ్య పనులపై తగు సూచనలు, సలహాలు ఇచ్చారు, ప్రజలకు త్రాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలని సూచించారు, గ్రామాల్లో సమస్యలు ఎప్పటికప్పుడు పరిశీలించి చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు, ఆయన వెంట పంచాయితీ కార్యదర్శి లింగం, సిబ్బంది ఉన్నారు.

## గట్రేడ్డిపల్లిలో మైసమ్మ విగ్రప్రతిష్టపన



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని గట్రేడ్డి పల్లి గ్రామం లో మంగళవారం ఉదయం కృష్ణ మూర్తి పూజారి చేత మైసమ్మ విగ్రప్రతిష్టపన చేయడం జరింది. గత రెండు రోజుల ముందు నుండి మైసమ్మ విగ్రహానికి మొదటి రోజు నీళ్లలో, రెండవ రోజు ధాన్యాలలో పవిత్రమైన పూజలతో అమ్మవారిని శాంతింప చేశారు. సాయంత్రం బోనాల ఊరేగింపు , భజన లతో ప్రతిష్ఠాపన కార్యక్రమనీ అంగరంగ వైభవంగా భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. ఇట్టి కార్యక్రమంలో బపన్ పల్లి గవినోళ్ళ శ్రీనివాస్, గ్రామసర్పంచ్ మహేశ్వరి బసంత్ రెడ్డి, అన్నాసాగర్ మోహన్ రాజ్, రంగయ్య గ్రామ నాయకులు రాం రెడ్డి, తిమ్మరెడ్డి, బుగ్గప్ప ఉప సర్పంచ్, నారాయణ రెడ్డి వార్డు మెంబర్, సాయిరెడ్డి, వెంకట్ రెడ్డి, హన్మంతుగ్రామ యువకులు, పెద్దలు పాల్గొన్నారు.

## ఆర్జిత సెలవులు మంజూరు చేయాలి

### - ఆల్‌మేవా రాష్ట్ర అధ్యక్షుడు షేక్ ఫరూక్ హుస్సేన్

**పాలమూరు మేజర్‌న్యూస్:** నిబంధనల ప్రకారం ఉపాధ్యాయులకు నెలరోజుల ఆర్జిత సెలవులు మంజూరు చేయాలని తెలంగాణ ఆల్ మేవ రాష్ట్ర అధ్యక్షులు షేక్ ఫరూక్ హుస్సేన్ మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ఆధ్వర్యములో ఈ వేసవి సెలవులు ముగిసే లోగా అన్ని వసతుల కల్పన కోసం నిత్యం ప్రధాన ఉపాధ్యాయుల పర్యవేక్షణలో పనులు పూర్తి చేయాలని ప్రజా ప్రభుత్వం ఆదేశాలు జారీచేయడం హర్షద దాయకం అన్నారు. గత ప్రభుత్వం 2016 మధ్యాహ్న భోజన విధులు నిర్వహింపజేసుకొని ఆర్జిత సెలవులు మంజూరు చేయలేదన్నారు. గత ప్రభుత్వం లాగా ప్రస్తుత ప్రభుత్వం చేయకూడదు అని ప్రకటనలో ఆశాభావం వ్యక్తం చేశారు.

## సిఎం చిత్ర పటానికి పాలభిషేకం



**నారాయణపేట మేజర్ న్యూస్ :** జిల్లా కేంద్రంలో ముదిరాజ్ జిల్లా నాయకుల ఆధ్వర్యంలో మంగళవారం పేట సత్యనారాయణ చౌరస్తా సమీపంలో రేవంత్ రెడ్డి బిసిడి నుండి ముదిరాజులును బిసిఏ లోకి చేరుస్తామని సోమవారం నారాయణపేటలో జరిగిన జనజాతర సభలో హామీ ఇచ్చారు దినితో ముదిరాజ్ నాయకులు సిఎం చిత్రపటానికి పాలభిషేకం చేశారు. ముదిరాజ్ నాయకులు కోనంగేరి హన్మంతు కే.జనార్ధన్ ,నాగరాజు సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## గల్లంతైన యువకుడి మృతదేహం లభ్యం

**బిజినపల్లి మేజర్ న్యూస్:** ఈతకు వెళ్ళి ప్రమాదవశాత్తు నీటిలో మునిగి గల్లంతైన లక్ష్మణ్ నాయక్ (18) అనే యువకుడి మృతదేహం మంగళవారం ఉదయం ఎన్డీఆర్ఎఫ్ దళాలు బయటకు తీసినట్లు ఎస్సై నాగశేఖర్ రెడ్డి తెలిపారు. శనివారం సాయంత్రం ఈత కొడుతూ నీట మునిగి మృతి చెందిన లక్ష్మణ్ నాయక్ మృతదేహాని స్థానిక అగ్నిమాపక సిబ్బందితో గాలించిన లభించకపోవడంతో సోమవారం సాయంత్రం హైదారాబాద్ నుంచి ఎన్డీఆర్ఎఫ్ దళాలను రప్పించి నీటి గుంటలో గాలించగా నీటి అడుగులో రాళ్ళ మధ్య ఇరుకపోవడంతో శవం నీటిపై తేలకుండా అక్కడే ఉన్నట్లు గ ర్తించి బయటకు తీశారు నాగర్ కర్నూల్ జిల్లా ఆసుపత్రిలో శవాన్ని పోస్టుమార్టం చేసి బంధువులకు మృతదేహాని అందజేసినట్లు ఎస్సై తెలిపారు. ఈఘటనపై మృతుడి తండ్రి ఆంజనేయులు నాయక్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

# దేశ సమగ్రాభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యం

### - ఇంటింటికి ఐదు న్యాయాల గ్యారెంటీ పత్రం - యూత్ కాంగ్రెస్ ద్వారా ఓటీపీ నమోదు ప్రక్రియ

### - మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు డాక్టర్ శ్రీనివాస్ రాథోడ్



**లింగాల ,మేజర్ న్యూస్:** పేదరికాన్ని నిర్మూలిస్తూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా పనిచేస్తున్న కాంగ్రెస్ పార్టీ జాతీయ విధానలతోనే ప్రజలకు మేలు చేకూరుతుందని, కాంగ్రెస్ ప్రజా పాలన ద్వారానే అన్ని రంగాల కు న్యాయం దేశ సమగ్రాభివృద్ధి సాధ్యమని మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు డాక్టర్ శ్రీనివాస్ రాథోడ్ అన్నారు.మంగళవారం మండల కేంద్రమైన లింగాలలో ఇంటింటికి తిరుగుతూ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే దేశవ్యాప్తంగా అమలు చేయబోయే పథకాల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వంతో విసుగు చెందిన ప్రజలు కాంగ్రెస్ వైపు చూస్తున్నారని అన్నారు రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ముమ్మాటికి అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా పేదలకు అండగా నిలిచే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీలోని అన్ని శ్రేణుల సహకారాలతో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో జాతీయ కాంగ్రెస్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఐదు న్యాయాల గ్యారెంటీ పథకాల గుర్చి గ్రామాలలో వివరిస్తూ ఇంటింటి విస్తృత ప్రచారం నిర్వహిస్తూ ఓటీపీ నమోదు ప్రక్రియ చేపట్టినట్టు వెల్లడించారు.కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే సమన్యాయం లక్ష్య సాధనలో భాగంగా జన గణన చేపట్టి సామాజిక, ఆర్థిక అంశాలతో కూడిన కుల గణన చేయడం, రాజ్యాంగ సవరణ ద్వారా ఎస్సీ, ఎస్టీ, ఓబీసీల రిజర్వేషన్ 50% మించకూడదనే పరిమితి తొలగిస్తామన్నారు.ఎస్సీ,ఎస్టీ ఉప ప్రణాళిక (సబ్ ప్లాన్)తో జనాభా ప్రాతిపాదికన ఎస్సీ , ఎస్టీ వర్గాల ప్రజలకు వార్షిక బడ్జెట్లో ప్రత్యేక కేటాయింపులు, జల్-జంగల్-జమీన్ కై చట్టపరమైన హక్కు కల్పించి అటవి ప్రాంతంలోని గిరిజన, ఆదివాసీల హక్కులను సంవత్సరంలోపు పరిష్కారిస్తమన్నారు. ఆదివాసీలు అధికంగా నివసించే ప్రాంతాలను ఆదివాసి ప్రాంతాలుగా గుర్తింపునిస్తామన్నారు. రైతు న్యాయంలో భాగంగా స్వామినాథన్ కమిటీ సిఫార్సులను అనుసరించి పంటల సరైన ధరనిస్తూ మద్దతు ధరకు చట్టబద్ధత కల్పిస్తామన్నారు. రైతుల ప్రస్తుత రుణాల మాఫీ కోసం ప్రత్యేక కమిషన్ ఏర్పాటు , బీమా చెల్లింపుల ప్రత్యక్ష బదిలీతో పంట నష్టం జరిగిన రైతులకు పంటల బీమా పథకం ద్వారా 30 రోజుల్లో పరిహారం ఇస్తామన్నారు. వ్యవసాయ ఉత్పాదకాలపై జిఎస్టి రద్దు చేస్తామన్నారు.కార్మిక అధ్యాయంలో భాగంగా ఆరోగ్య హక్కు చట్టం ద్వారా ప్రతి కార్మికునికి ఉచిత నిత్యవసర రోగ నిర్ధారణ పరీక్షలు, మందులు, ఆపరేషన్ తో కూడిన ఆరోగ్య రక్షణ ఇస్తామన్నారు. జాతీయస్థాయిలో కనీస వేతనం రోజుకి రూ. 400 చొప్పున, జాతీయ ఉపాధి హామీ పథకం కార్మికులకు కూడా వర్తింపచస్తామన్నారు. పట్టణ ప్రాంత కార్మికులకు ఉపాధి హామీ చట్టం వర్తింపజేస్తమన్నారు. సామాజిక భద్రత లక్ష్య సాధనకై అసంఘటిత కార్మికులకు జీవిత, ప్రమాద బీమా వర్తింపు, ఉద్యోగ భద్రత నిస్తూ కీలక ప్రభుత్వ విధులలో కాంట్రాక్టు ఉద్యోగుల వ్యవస్థ రద్దు చేస్తామని అన్నారు. యువ న్యాయంలో భాగంగా ఖచ్చితమైన తొలి ఉద్యోగాల నియామకాల భరోసా కల్పిస్తు కేంద్ర ప్రభుత్వ పరిధిలోని 30 లక్షల ఉద్యోగ ఖాళీలను జాబ్ క్యాలెండర్ ద్వారా భర్తీచేస్తామన్నారు. విద్యావంతులైన యువతీ,యువకులకు నెలకు రూ.8500 (రూ.ఒక లక్ష సంవత్సరానికి) ఉపకార వేతనంతో ఒక సంవత్సరం పాటు అప్రెంటీస్ షిప్ శిక్షణ ఇస్తామన్నారు. ప్రశ్నపత్రాలు లీకేజీకి విముక్తి కల్పస్తూ అన్ని పరీక్ష పత్రాల లీకేజ్ని అరికట్టడం కోసం ప్రత్యేక చట్టం తేస్తామన్నారు. గిగ్ ఆర్థిక వ్యవస్థలో సామాజిక భద్రత ఇస్తామని, గిగ్ కార్మికులకు సామాజిక భద్రత కూడిన అనువైన పని వాతావరణ కల్పన,యువ కిరణాలుకై రూ.5000 కోట్ల ప్రత్యేక నిధితో అంకుర సంస్థలు (స్టార్టప్లు) స్థాపించి యువతకు ప్రోత్సాహకాలు ఇస్తమన్నారు.మహిళా న్యాయంలో భాగంగా మహాలక్ష్మిలో ప్రతి పేద మహిళకు సంవత్సరానికి లక్ష రూపాయలు, సగం జనాభా పై పూర్తి హక్కు కొత్తగా ఏర్పడే కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలలో మహిళలకు 50 శాతం రిజర్వేషన్ కల్పి స్తామన్నారు. అంగన్వాడి, ఆశ, మధ్యాహ్న భోజన కార్మికుల వేతనాలలో కేంద్రం వాటా రెట్టింపు చేసి శ్రామకి గౌరవం కల్పించడం జరుగుతుందన్నారు. ప్రతి గ్రామంలో మహిళల హక్కుల సాధన కోసం మహిళా అధికార సహాయకురాలు (మైత్రి) నియామకాలు చేస్తామన్నారు. సావిత్రిబాయి పూలే వసతి గృహాలు పేరుతో ఉద్యోగాలు చేస్తున్న మహిళలకు వసతి గృహాల సంఖ్య రెట్టింపు చేయడం జరుగుతుందన్నారు. ఐదు న్యాయాల పట్ల గ్రామాలలో విశేష స్పందన లభిస్తున్నదని తెలిపారు. పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పూజారి వెంకటయ్య, కాంగ్రెస్ ,యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్డీఎస్‌ను ఆగం చేసిండ్రు

### - కెసిఆర్ ఓట్ల కోసం అలంపూర్ ప్రజలను మోసం చేసిండు - ఎంపీ అభ్యర్థి మల్లురవి

### - ఎంపీ సీటును గెలిపించి ఇనాం ఇద్దాం - ఢిల్లీలో అధికార ప్రతినిధి జితేందర్ రెడ్డి





**మానవపాడు మేజర్ న్యూస్ :** ఆర్డిఎస్ ఆధునికరణ చేసి అలంపూర్ రైతులకు సాగునీరు వచ్చేవరకు ఆర్డీఎస్ కట్టపై కుర్చీ వేసుకుని కూర్చుంటానని మాయ మాటలు చెప్పి కెసిఆర్ ఓట్లు దండుకొని మోసం చేశాడని, మల్లమ్మకుంట, వల్లూరు రిజర్వాయర్ నిర్మిస్తానని కల్లబొల్లి మాటలు చెప్పాడని గత బీఆర్ఎస్ పాలన తీరుపై ఎంపీ అభ్యర్థి మల్లురవి అగ్రవ్యక్తం చేశారు. లోక్సభఎన్నికల సందర్భంగా జోగులాంబ గద్వాల జిల్లా మానవపాడు మండల కేంద్రం, అమరవాయి గ్రామాల్లో జోరుగా ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో భాగంగా కిలోమీటర్ మేరకు భారీ ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ ఒకవైపు బీఆర్ఎస్ మరోవైపు బిజెపి రాష్ట్ర ప్రజలకు చేసింది ఏమీ లేదని మండిపడ్డారు. ఒక్కసారి ఎంపీగా అవకాశం ఇచ్చి చూడాలని, ప్రజలకు అండగా ఉండి సేవలు చేస్తానన్నారు. ఢిల్లీలో బీజేపీ పార్టీని... రాష్ట్రంలో టిఆర్ఎస్ పార్టీకి బుద్ధి చెప్పాలంటే నాగర్ కర్నూల్ ఎంపీ అభ్యర్థిగా మల్లు రవిని భారీ మెజార్టీతో గెలిపించి అలంపూర్ నుండి గిఫ్ట్ ఇద్దామని ఢిల్లీలో అధికార ప్రతినిధి జితేందర్ రెడ్డి అన్నారు. అన్నదమ్ముల కలిసి జీవించే మన దేశాన్ని కుల మతాలతో రెచ్చగొడుతున్నారు తప్ప అభివృద్ధి చేసిన సందర్భం లేదని జడ్పీ చైర్మన్ సరిత అన్నారు. ఏఐసీసీ సెక్రటరీ సంపత్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం సాధించిన తర్వాత కుటుంబ పాలన సాగింది తప్ప అభివృద్ధి ఎక్కడ జరిగిన సందర్భం లేదని గుర్తు చేశారు. భారీ మెజార్టీతో ఓట్లు వేసి గెలిపించాలని మానవపాడు మండల ప్రజలను కోరారు. ఎన్నికలు అయిన వెంటనే మల్లమ్మ కుంట, వల్లూరు రిజర్వాయర్ వెంటనే పూర్తి చేసి. అలంపూర్ రైతులకు సాగునీటిని అందిస్తామని హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరు గ్యారెంటీలను ఏవిధంగా 100 రోజుల్లో అందించారు. అలంపూర్ ప్రజలకు ఇచ్చిన హామీని కూడా వెంటనే పూర్తి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# వాసవి మాత దయ ఉంటే ఎంపీగా గెలుస్తా : పూరి సురేష్ శెట్టి



**గద్వాల మేజర్ న్యూస్** శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవత అనుగ్రహం ఉంటే తాను మహబూబ్నగర్ ఎంపీగా గెలుస్తానని వాసవి సేవా సమితి జాతీయ అధ్యక్షుడు పూరి సురేష్ శెట్టి అన్నారు. మంగళవారం మల్దకల్ మండల కేంద్రంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానమును సందర్శించిన సేవా సమితి జాతీయ అధ్యక్షులు పూరి సురేష్ శెట్టి హాజరై పూజలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పూరి సురేష్ శెట్టి మాట్లాడుతూ రాజకీయ ప్రస్తావన లో మహబూబ్నగర్ ఎంపీ స్థానానికి ఇండిపెండెంట్గా పోటీ చేయనున్నట్లు ఆయన తెలిపారు. మల్దకల్ ఆర్యవైశ్య సోదరి సోదరీమణులను కలవడానికి రావడం జరిగిందనీ మల్దకల్ ఆర్యవైశ్యులు కలిసి మహబూబ్నగర్ సెగ్మెంట్లో మన ఆర్యవైశ్యులకు తనను సపోర్ట్ చేయమని ఆయన ఆర్యవైశ్యులను వేడుకోవడం జరిగింది. దానికి సానుకూలంగా స్పందించిన ఆర్యవైశ్యులు రాజకీయ ప్రస్తావనలో ఎలాంటి సహాయ సహకారాలు కానీ అందిస్తామని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జోగులాంబ గద్వాల జిల్లా సేవాసమితి అధ్యక్షులు మనసాని నాగరాజు, మల్దకల్ పట్టణ అధ్యక్షులు బాదం శ్రీనివాసులు, మల్దకల్ మండల అవోపా అధ్యక్షులు నరహరి వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు జి రామయ్య, పళ్ళ వెంకటేశ్వర్లు, నీలి పల్లి వెంకటేష్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## బీజేపీతోనే పల్లెల అభివృద్ధి



**బిజినపల్లి మేజర్‌న్యూస్:** బీజేపీతోనే పల్లెల అభివృద్ధి సాధ్యమవుతుందని బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కాసోజు నారాయణాచారి అన్నారు. మం డలంలోని మహదేవునిపేట, లట్టుపల్లి ఖానాపూర్ గ్రామాల్లో మంగళవారం మండల అధ్యక్షుడు భూషయ్యతో కలిసి ఇంటింటి వెళ్ళి ఎన్నికల ప్రచారం నిర్వహించి కమలం గుర్తుకు ఓటు వేసి నాగర్‌కర్నూల్ పార్లమెంటు నియోజక వర్గ ఎంపీగా భరత్ ప్రసాద్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కేంద్రంలోని పీఎం నరేంద్రమోడి అధ్వర్యంలోని ప్రభుత్వం ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలను అందించి బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తుందని అన్నారు. మోడీతోనే దేశ రక్షణ, ఆర్థికాభివృద్ధి, ప్రజల సంక్షేమం సాధ్యమవు తుందని తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు సుబ్బారెడ్డి, సీనియర్ నాయకులు సీనియర్ నాయకులు మట్ట వెంకట రాములు గౌడ్ బాలస్వామి. పర్వతాలు, నరేందర్ రెడ్డి మట్ట బాలస్వామి గౌడ్ కొండల్ రెడ్డితదితరులు ఉన్నారు.

## సివిల్స్‌లో తెలంగాణ యువతీకి దేశంలోనే మూడో ర్యాంక్

### - హర్షం ప్రకటించిన పొన్నకల్ మాజీ సర్పంచ్



**అడాకుల, మేజర్ న్యూస్:** పాలమూరు ముద్దుబిడ్డ తెలంగాణ యువతి అనన్య రెడ్డి కి సివిల్స్ లో మూడవ ర్యాంకు సాధించారు యూపీఎస్సీ సివిల్స్ ఫలితాలు 10 16 మందిని ఎంపిక చేయగా ఆదిత్య శ్రీ వాత్సవకు మొదటి ర్యాంకు రాగా అనీష్ ప్రధాన్ రెండవ ర్యాంకు సాధించారు అడ్డాకుల మండలం పొన్నకల్ గ్రామానికి చెందిన దోనూర్ సురేష్ రెడ్డి కూతురు అనన్య రెడ్డి సివిల్స్ లో మూడో ర్యాంకు సాధించడంతో అనన్యా రెడ్డికి సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక అభినందనలు హర్షం ప్రకటించారు పాలమూరు ముద్దుబిడ్డ మూడో ర్యాంకు సాధించడంపై పొనకల్ మాజీ సర్పంచ్ కల్పన విజయ్ కుమార్ రెడ్డి హర్షం ప్రకటిస్తూ ప్రత్యేక అభినందనలు తెలుపుతూ అనన్య రెడ్డి ముందు ముందు ఎన్నో విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

## వంశీ చందర్ రెడ్డి నామినేషన్‌కు పెద్ద ఎత్తున తరలిరావాలి : హాజరుకానున్న సీఎం రేవంత్ రెడ్డి



**మక్తల్,మేజర్ న్యూస్:** రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మహబూబ్ నగర్ ఎంపీ స్థానానికి కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలో ఉన్న చల్లా వంశీ చందర్ రెడ్డి... ఈనెల 19వ తేదీ శుక్రవారం మహబూబ్ నగర్ లో నామినేషన్ వేయనున్నారని, కార్యక్రమానికి మఖ్తల్ నియోజకవర్గం నుంచి పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు తరలి వచ్చి విజయవంతం చేయాలని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి కోరారు. ప్రెస్ మీట్ లో మాట్లాడుతూ... నామినేషన్ కార్యక్రమానికి సీయం రేవంత్ రెడ్డి స్వయంగా హాజరై, నామినేషన్ పత్రాలను అందించనున్నారని తెలిపారు. నామినేషన్ కార్యక్రమానికి పెద్ద ఎత్తున ర్యాలీ గా తరలి వెళ్లి, క్లాక్ టవర్ వద్ద కార్నర్ మీటింగ్ ఉంటుందని, సీఎం రేవంత్ రెడ్డి సహా ముఖ్య నాయకులు హాజరవుతున్నారని తెలిపారు. మఖ్తల్ నుంచి పెద్ద ఎత్తున హాజరై, వంశీ చందర్ రెడ్డిని బలపరిచి, రాబోయే ఎన్నికల్లో మఖ్తల్ నియోజకవర్గం నుంచి భారీ మెజారిటీ అందించాలని కోరారు. కార్యక్రమంలో నేతలు రాజప్పగౌడ ,ఎ.రవికుమార్, నూరుద్దీన్, గడ్డం రమేశ్, బి.వెంకటేశ్, కల్లూరి గోవర్ధన్, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

## ఆయిల్ ఫామ్ పంట దిగుబడి ప్రారంభం



**ఐజ మేజర్ న్యూస్ :** ఐజ జోగులాంబ జిల్లా ఉద్యానవణ శాఖ అధికారి ఎంఏ అక్బర్, ఫీల్డ్ అసిస్టెంట్ యుగంధర్ ఆదేశాలతో ఆయిల్ఫామ్ తోటలో పండించిన మొదటి పంట దిగుబడిని రైతు ప్రభాకర్ తండ్రి పెద్ద సంజన్న ఆయిల్ ఫామ్ గెలలను కోశారు. ఈ సందర్భంగా ఐజ.రైతు ప్రభాకర్ మాట్లాడుతూ ఉద్యానవన శాఖా అధికారులు మన జిల్లాలో ఫామ్ ఆయిల్ పంట వేయడానికి భూములు ఎంతో అనుకూలంగా ఉన్నాయని చెప్పడంతో నేను 5 ఎకరాల్లో ఆయిల్ ఫామ్ తోట వేశానని అన్నారు.3 సంవత్సరాల 7 నెలలకే మంచి దిగుబడి వచ్చింది అధికారులు తూకం వేయగా ఒక్కో గెల 8 నుండి 10 కేజీలు ఉంది, 5 ఎకరాలకు కలిపి 1 కింటా 20 కేజీలు వచ్చిందని హర్షం వ్యక్తం చేశారు. ఇంత దిగుబడి రావడానికి ఉద్యాన వన అధికారులు మరియు ఫీల్డ్ ఆఫీసర్ యుగంధర్ ఎన్నో సార్లు పంటను పరిశీలించి ఏ సమయానికి ఏ మందు వేయాలో సూచించాడని తెలిపారు. అయిజ మండలంలోనే ఆయిల్ ఫామ్ తోట మొదటి పంట దిగుబడి కోయడం ఆనందంగా ఉందని రైలు అన్నారు. ఈ ఆయిల్ ఫామ్ గెలలను అధికారులు భద్రాద్రి కొత్తగూడెం దగ్గర ఉన్న శ్వరావుపేట ఆయిల్ మిల్లుకు రవాణ చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

# సీయం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

### - ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికి మంత్రి పదవి హామీపై హర్షం వ్యక్తం



**మక్తల్, మేజర్ న్యూస్:** మక్తల్ టౌన్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి నివాసంలో సీయం రేవంత్ రెడ్డి చిత్రపటానికి మంగళవారం ఉదయం పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం కాంగ్రెస్ నాయకులు మిఠాయిలు తినిపించుకున్నారు. సోమవారం జనజాతర సభలో సీయం రేవంత్ రెడ్డి మాట్లాడు తూ మక్తల్ఎమ్మెల్యే, ముదిరాజ్ ముద్దుబిడ్డ వాకిటి శ్రీహరికి ఆగస్టు 15 వతేదీలోగా మంత్రి పదవి రాబోతుం దని చెప్పడంతో మక్తల్ నియోజకవర్గ వ్యాప్తంగా పార్టీలకు అతీతంగా అందరూ ఆనందం వెల్లిబుచ్చుతున్నారని తెలిపారు. రాష్ట్రంలోనే ఏకైక ముదిరాజ్ ఎమ్మెల్యే, జనాభాలో అత్యధిక శాతం ఉన్న ముదిరాజులు గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి పూర్తిస్థాయిలో అండదండగా నిలిచారని, త్వరలో జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో సైతం ముదిరాజులు కాంగ్రెస్ పార్టీకి మద్దతు పలకాలని రేవంత్ రెడ్డి కోరినట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ తరఫున మెదక్ నుంచి నీలం మధు ముదిరాజ్ బరిలో ఉన్నారని, గత అసెంబ్లీ ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ ముదిరాజులకు ఒక్క సీటు కూడా కేటాయించలేదని, దీంతో ముదిరాజులు పెద్ద మొత్తంలో అసెంబ్లీ ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్పారని అన్నారు. ముదిరాజులకు కాంగ్రెస్ పార్టీ పూర్తి భరోసా ఇస్తుందని, ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత ముదిరాజులను బిసి-డి నుంచి బీసీ ఏకు మార్చే ప్రక్రియ ప్రారంభిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికి మంత్రి పదవి లభిస్తే... ఎక్కువ స్థాయిలో నిధులు రాబట్టుకొని నియోజకవర్గాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసుకునేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో నేతలు బి.గణేష్ కుమార్, రాజప్ప గౌడ్, కట్ట సురేష్ కుమార్ గుప్తా, ఏ. రవికుమార్, మందుల నరేందర్, గొల్లపల్లి నారాయణ, కట్ట వెంకటేష్ ,బోయ వెంకటేష్, వల్లంపల్లి లక్ష్మన్న, వాకిటి శ్యామ్, పసుల రంజిత్ రెడ్డి ,నూరుద్దీన్, శాలం, శంషొద్దీన్, గుతలి శివకుమార్, మంజూరు ఇలాహి, నరసింహు లు గౌడ్, కల్లూరి గోవర్ధన్, రవికుమార్, నాగరాజ్, అసమర్దీన్, ఫయాజ్, మిస్కిన్ నాగరాజు, చందాపురం నరసింహులు, లక్ష్మన్న, రాములు, లక్ష్మన్న, బోయ నర సింహ, సాదిక్, పెద్దింటి మల్లేష్, నరసింహ, సురేష్, వెంకటేష్, శ్రీ యల్, గొల్లపల్లి సూర్యకుమార్, నరేష్, అఫ్రోజ్, పంచలింగాల నాగేష్, హెూటల్ నయోమ్ ,ఆత్మూరు వెంకట్ రెడ్డి, వడ్డే బాలరాజ్, దీపక్, మాల కట్టే రాములు, శ్రీనివాసులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

## నేటి సీతారాముల కల్యాణానికి భారీ ఏర్పాట్లు : ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు పూజారి భాస్కర్



**లింగాల, మేజర్ న్యూస్:** శ్రీ కోదండ రామస్వామి దేవాలయం సీతారాముల కల్యాణ మహెూత్సవానికి ముస్తాబయింది.నేడు జరగబోయే కళ్యాణ మహెూత్సవ వేడుకలను ఘనంగా జరపడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు పూజారి భాస్కర్ తెలిపారు ప్రతి సంవత్సరం ఈ దేవాలయంలో 11 రోజులపాటు వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లలు ఆయన తెలిపారు. మంగళవారం అగ్ని ప్రతిష్ట, 12 గంటలకు ధ్వజారో హణం ,సాయంత్రం నాలుగు గంటలకు భేరి పూజ దేవతాహ్వానము కార్యక్రమాలను మంగళ వాయిద్యాల మధ్య ఆలయ పూజారి ధరూరు రామాచార్యులు సాంప్రదాయ రీతిలో ఘనంగా నిర్వహించారు. అనంతరం ఎదుర్కోల సేవ ఉత్సవం శోభాయ మానంగా జరిగింది. దేవాలయంలో పెయింటింగ్ రంగురంగుల దీపాలంకరణలతో అందంగా అలంకరించారు. కళ్యాణ మహెూత్సవానికి హాజరయ్యే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా తాటాకులతో కానుగాకులతో సలువ పందిళు ్ళ వేయించినట్లు అభివృద్ధి కమిటీ అధ్యక్షులు పూజారి భాస్కర్ తెలిపారు.దాతల సహకారంతో భక్తులకు వేసవి తాపం లేకుండా తాగునీటి వసతి కూడా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కళ్యాణానికి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా మౌలిక వసతులను కల్పిస్తూ పకడ్బందీగా చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో కమిటీ మహిళ అధ్యక్షురాలు ఇందిరమ్మ, తరుణ్, విశ్రాంత సైనికుడు వెంకటయ్య, మల్లె పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ షాపును ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎన్ఫోర్ మెంట్ అధికారి



**ఐజ మేజర్ న్యూస్ :** ఐజ మున్సిపాల్టీ పరిధిలో గల పలు రేషన్ షాపు లను ఎన్ఫో ర్మెంట్ డిప్యూటీ తహశల్దార్ మంగమ్మ ఆకస్మికంగా తనిఖీ చేశారు. జోగులాంబ గద్వాల జిల్లాకు ఐజ మున్సిపాలిటీ పరిధి లోపల ఆకస్మికంగా తనిఖీ చేశారు తనిఖీ చేసిన షాపు వివరాలు: కురువ రాములు షాపు నెం 08 అనంత మ్మ షాప్ 01. సురేష్ బాబు షాప్ 02 నార గడ్డ ఈరన్న 04 గీతా కళ్యాణి షాప్ 05 కీర్తి షాప్ 06 ఎం రమాదేవి 09 కే మాధవి లత 10 పి రాధ 11 ఎం రమాదేవి 12 ఎస్ శ్రీధర్ 43 సుజాత 44 వసంత 45 ఇంచార్జి వసంత 46 షాపులని ఆకస్మితంగా తనిఖీ చేసి సిబిలను, ఆర్ఓలను, కాటాలను క్షుణ్ణంగా పరిశీలించింది మరి అంతే కాకుండా వినియోగదా రులను కూడా పిలిచి బియ్యాన్ని తినండి కాని అమ్ముకోకూడదు అని వారికి చెప్పింది ఈ విధంగా అమ్ముకున్నట్లయితే మీ యొక్క కార్డులను రద్దు చేస్తాం అని కూడా కార్డు వినియోగదారులు కూడా తెలియజేసింది మరి అంతే కాకుండా బ్లాక్ మార్కెట్ ఎవరు కూడా ప్రోత్సహించొద్దని కూడా డీలర్లకు సూచించింది ముఖ్యంగా ఈ మధ్యకాలంలో ఎక్కువ బ్లాక్ మార్కెట్ దొరుకుతుంది కనుక కస్టమర్లు ఎవరు కూడా బియ్యాన్ని అమ్ముకోవద్దండి తినండి దాంట్లో పౌష్టికమైన పదార్థాలతో కూడిన ఫోర్ ఎక్స్ ప్రోటీన్స్ ఉంటాయి కనుక దొడ్డు బియ్యం అయినా సరే ఆ పోరిక్ ప్రోటీన్స్ వాటిని తిని అందరు కూడా రక్తహీనత నుండి మీరు కాపాడుకోండి అని మంగమ్మ ఎన్ఫోర్స్మెంట్ కార్డు వినియోగదారులకు తెలియజేసింది మండుటెండలో కూడాఆమె లెక్క చేయకుండా మున్సిపాలిటీ లోపల ఆకస్మికంగా తనిఖీ చేసి డీలర్లను పరుగులు పెట్టించింది.

## కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి డాక్టర్ మల్లురవిని భారీ మెజార్టీతో గెలిపించుకుందాం

### - ఐఎన్టీయూసీ తాలూకా అధ్యక్షులు మహబూబ్ అలీ



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ నల్లురవిని భారీ మెజార్టీతో గెలిపించుకుందామని అచ్చంపేట ఐఎన్టియుసి తాలూకా అధ్యక్షులు మహబూబ్ అలీ మంగళవారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మన దేశంలో బిజెపి గవర్నమెంట్ 10 సంవత్సరాలు పాలించింది బడుగు బలహీన వర్గాలు బ్రతకలేని పరిస్థితికి దిగజార్చారని,ఓపక్క మతోన్మాదం పెరిగిందని, మరోపక్క రేట్లు పెరిగి సామాన్య మానవుడు ఏమి కొనలేక బ్రతకలేని పరిస్థితి వచ్చిందని, నరేంద్ర మోడీ గతంలో ప్రతి పేద వాడి అకౌంట్లో 15 లక్షల రూపాయలు వేస్తానని అబద్ధపు మాటలు చెప్పి గద్దినెక్కిన తర్వాత అన్ని మర్చిపోయారని, డిజిల్ పెట్రోల్ మరియు ఉప్పు, పప్పు చింతపండు, వంట నూనెలు నిత్యావసర వస్తువుల ధరలను ఇష్టానుసారంగా పెంచి సామాన్య మానవుడికి చాలా ఇబ్బందులకు గురి చేసేదని ఆవేదన వ్యక్తం చేశారు. నాగర్ కర్నూల్ పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి పిలిస్తే పలికే మల్లు రవి గత 30 సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీని నమ్ముకుని ఏ సమస్య వచ్చినా గాని తెలంగాణలో టిఆర్ఎస్ ప్రభుత్వం ఎంత ఇబ్బందుల గురిచేసిన కానీ అదరకుండా బెదరకుండా ప్రజలకు అండగా నిలిచిన నాయకులు డాక్టర్ మల్లు రవిని రేపు జరిగే పార్లమెంటు ఎన్నికల్లో అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ నాయకత్వంలో అచ్చంపేటలో 50వేల మెజార్టీ తగ్గకుండా ప్రతి ఒక్కరం కష్టపడి గెలిపించుకుందామని పిలుపునిచ్చారు.టిఆర్ఎస్ పార్టీకి ఓటు వేసిన అది బిజెపి వైపు చూస్తుందని, బిజెపికి వేసిన దేశం నాశనం అయిపోతుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీని గెలిపించుకుని రాహుల్ గాంధీని ప్రధానిగా చూడడమే మన లక్ష్యమని పార్టీ శ్రేణులకు గుర్తు చేశారు.

## మృతుని కుటుంబానికి అండగా ఉంటా - ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** జిల్లా కేంద్రంలోని 15 వ వార్డులో మృతుని కుటుంబానికి అండగా ఉంటానని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి భరోసా ఇచ్చారు. వనపర్తి పట్టణంలో 15వ వార్డుకు చెందిన కటిక మశు రామ్ మృతి చెందాడు. 15వ వార్డుకు చెందిన కటిక రమేష్, రఘుయాదవ్‌లు ఎమ్మెల్యే మేఘారెడ్డి దృష్టికి తీసుకువెళ్లగా, ఆయన మృతుని కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు లక్కాకుల సతీష్ , వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ్ చందర్ , కౌన్సిలర్ లక్ష్మీ రవి యాదవ్, ఓబీసీ పట్టణ అధ్యక్షులు బొంబాయి మన్నెంకొండ, సురేష్, శ్రీను, ఆరీఫ్, శశాంక్, అశోక్ కుమార్‌లు కటిక మశు రామ్ మృతదేహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.

## నేడు సీతారాముల కళ్యాణం

**గోపాలపేట మేజర్‌న్యూస్:** గోపాలపేట మండల కేంద్రంలోని శ్రీ శ్రీ కోదండరామ స్వామి దేవాలయంలో బుధవారం నాడు శ్రీ సీతారాముల కళ్యాణం అత్యంత వైభవంగా సాంప్రదాయ బద్ధంగా నిర్వహించబడునని కార్యనిర్వహకులు తెలిపారు కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనలని కోరారు కాగా కోదండరామస్వామి దేవాలయానికి కల్యాణ సందర్భంగా రాజాగోపురానికి రంగులు రాముల వారి ఆలయానికి ఆంజనేయస్వామి ఆలయానికి రంగులు విద్యుత్ దీపాలతో అలంకరించారు రావుల వారి ఆలయం చుట్టూ భక్తులు సిసి వేయించారు.

## అమ్రాబాద్ , పదర మండలాల ముఖ్య కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం



**అమ్రాబాద్ మేజర్ న్యూస్ :** పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశం లో భాగంగా ఉమ్మడి అమ్రాబాద్ ముఖ్య కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంకు ముఖ్య అతిథిగా అచ్చంపేట %మీాూ% డా. వంశీకృష్ణ డీసీసీ అధ్యక్షులు వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో నాగర్ కర్నూల్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి డా .మల్లు రవి గారి నీ మన అచ్చంపేట నియోజకవర్గం నుండి భారీ మెజార్టీ తో గెలిపించాలని ..కార్యకర్తలకు కోరారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎలా పని చేశారో ..పార్లమెంట్ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డా మల్లు రవి గారిని గెలిపించాలని ఈ కార్యక్రమంలో ఎంపీపీ శ్రీనివాసులు, మండల పార్టీ అధ్యక్షులు హరి నారాయణ గౌడ్, రామలింగయ్య గౌడ్ , ఇతర ప్రజా ప్రతినిధులు, ఉమ్మడి మండలంలోని ప్రజాప్రతినిధులు సీనియర్ ముఖ్య నాయకులు, యువకులు, పార్టీఅనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌తోనే రాష్ట్ర అభివృద్ధి : నాగర్‌కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ మల్లు రవి



**ఎర్రవల్లి మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా లోక్సభ ఎన్నికల్లో భాగంగా మంగళవారం అలంపూర్ నియోజకవర్గ ఎర్రవల్లి మండల కేంద్రంలో డాక్టర్ మల్లురవి రోడ్ షో నిర్వహించారు రోడ్ షోలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి కావాలంటే కాంగ్రెస్ తోనే సాధ్యమని ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు నడిగడ్డతో మంచి అనుబంధ ఉందన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంపడే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం 500 కి గ్యాస్ సిలిండర్ ఇలా చాలా అభివృద్ధి పథకాల వైపు ముందుకెళుతుందన్నారు. రైతుని రాజు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ ముఖ్య ఉద్దేశం అన్నారు. మాజీ ఎమ్మెల్యే ఏఐసీసీ కార్యదర్శిసంపత్ కుమార్ మాట్లాడుతూ నియోజకవర్గంలో ఒకసారి బీఆర్ఎస్ కి ఓటేసి ప్రజలు మోసపోయారని అలా జరగకుండా ఈసారి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలిపించుకునే బాధ్యత మనందరిపై ఉందన్నారు కాంగ్రెస్ పార్టీ గెలుపుతో నియోజకవర్గ%శీ% అభివృద్ధి చెందుతుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సీఈఐఆర్ సాంకేతిక పరిజ్ఞానంతో పోయిన సెల్ ఫోన్ బాధితులకి అప్పగింత



**గోపాలపేట మేజర్‌న్యూస్:** సిఈఐఆర్ సాంకేతిక పరిజ్ఞానంతో పోగొట్టుకున్న సెల్ ఫోన్ గుర్తించి బాధితునికి అప్పగించినట్లు ఎస్సై హరిప్రసాద్ హెడ్ కానిస్టేబుల్ రాజు లు తెలిపారు వివరాలు ఇలా ఉన్నాయి ఫిబ్రవరి 17వ తేదీన కేశంపేట కొత్త తండా కు చెందిన హర్యానాకు తన రెడ్మి ఫోను గోపాలపేట బస్టాండ్ లో పోగొట్టుకున్నాడు ఈ విషయాన్ని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా సీఈఐ ఆర్ పోర్టల్ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి పోగొట్టుకున్న పోను గుర్తించి బాధితునికి అప్పగించినట్లు ఎస్సై తెలిపారు ఎవరైనా తమ సెల్ ఫోన్ పోగొట్టుకున్న వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎస్ఐ తెలిపారు ఫోను విలువ దాదాపు 21 ఉంటుందని పోలీసులకు ప్రత్యేక ధన్యవాదాలు బాధితుడు తెలియజేశారు.

# దేశంలో మత్స్య సంపదను సుస్థిర నిర్మాణ అభివృద్ధి చేయాలి

### - జాతీయస్థాయి చర్చ సమూహం బ్రోచర్ విడుదల



**మహబూబ్ నగర్ విద్యా విభాగం మేజర్ న్యూస్ :** ప్రభుత్వ ఎన్టీఆర్ మహిళా డిగ్రీ కళాశాలలో జంతుశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో “భారతదేశ మత్స్య సాగు యొక్క సుస్థిర నిర్మాణ అభివృద్ధికి ఆవిష్కరణలు, సంవిధానం, క్రయవిక్రయాలు“ అను అంశంపై ఒకరోజు జాతీయస్థాయి సదస్సు ఏప్రిల్ 29వ తేదీ 2024 న నిర్వస్తామని కళాశాల ప్రిన్సిపల్ కెప్టెన్ డాక్టర్ ఎం విజయ్ కుమార్ మంగళ వారం ఓ ప్రకటనలో తెలిపారు. పాలమూరు యూనివర్సిటీ వైస్ ఛాన్సర్ ప్రొఫెసర్ ఎల్బి లక్ష్మీకాంత్ రాథోడ్ చేతులమీదుగా వన్డే నేషనల్ సెమినార్ కు సంబంధించిన బ్రోచర్ను విడుదల చేశారు. ఈ సెమినార్ ను ఉద్దేశించి వైస్ ఛాన్సర్ ప్రొఫెసర్ ఎల్బి లక్ష్మీకాంత్ రాథోడ్ మాట్లాడుతూ, మత్స్య పరిశ్రమకు భారతదేశం తన ఆర్థిక వ్యవస్థను వృద్ధి చేసుకోవడానికి మరియు దీర్ఘకాలిక మరియు స్థిరమైన దేశీయ పరిశ్రమలను సృష్టించడానికి ఇలాంటి జాతీయ సెమినార్లు ఒక అద్భుతమైన అవకాశాన్ని అందిస్తుందని నీలి ఆర్థిక వ్యవస్థ భారతదేశానికి దాని ఆర్థిక వ్యవస్థను అగ్రస్థానానికి నడిపించే కొన్ని కీలకమైన నిర్ణయాలను, సలహాలను, సూచనలను జాతీయ సెమినార్ వేదికగా విద్యావంతుల సమక్షంలో భారత దేశంలో మత్స్య పరిశ్రమను సుస్థిర నిర్మాణ అభివృద్ధి కొరకై గల అవకాశాలను అలాగే సవాళ్లను వివిధ అంశాలపై జాతీయస్థాయి విశ్వవిద్యాలయాలు ఉన్నత విద్యా సంస్థలకు సంబంధించిన ఆచార్యులు ఎందరో విద్యావంతులు రీసెర్చ్ చేసిన ప్రతిభావంతుల సమక్షంలో వీటన్నింటిపై లోతుగా చర్చించే ఒక చక్కటి వేదికగా జాతీయస్థాయిలో మత్స్య పరిశ్రమను సుస్థిర నిర్మాణ అభివృద్ధి చేయడానికి దోహదపడుతుందని తెలిపారు .ఈ కార్యక్రమంలో జంతుశాస్త్ర విభాగ అధిపతి జి స్వాతి, జంతు శాస్త్ర అధ్యాపకులు పాల్గొన్నారు.

## అక్రమ వెంచర్ పై చర్యలు తీసుకోవాలి



**ఊర్కొండ, మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని రాచాలపల్లి రోడ్డులో వెలసిన అక్రమ వెంచర్ పై చర్యలు తీసుకోవాలని మండల వాసులు కోరుతున్నారు. మండల కేంద్రం కావడంతో భూములకు కోట్ల రూపాయల విలువ రావడంతో రియల్ వ్యాపారుల కన్ను పడింది. అనుమతులు లేకుండానే వెంచర్లు ఏర్పాటు చేసి ప్రజలకు తప్పుదోవ పట్టిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. రాచాలపల్లి రోడ్డులో ఎస్వీ వెంచర్ పేరిట సర్వే నంబర్లు 401, 402 లో 16 ఎకరాలకు అనుమతులు తీసుకున్నామని దానికి పక్కలోనే మరో పదకొండు ఎకరాలకు అనుమతులు లేకుండానే విక్రయిస్తున్నారని పలువురు ఆవేదన చెందుతున్నారు. ఈ వెంచర్ సమీపంగా ఉన్న ప్రభుత్వ భూములను ఆక్రమించుకొని ప్లాట్లు చేశారని, సర్వేయర్ల పై ఒత్తిడి తీసుకువచ్చి ప్రభుత్వ భూములను పట్ట భూమిలోకి తీసుకువచ్చి వెంచర్ ఏర్పాటు చేయడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నింస్తున్నారు. అధికారుల పైన ఒత్తిడి తెచ్చి తప్పుడు సర్వేలు నిర్వహించారని సర్వేయర్లపై ఉన్నత అధికారులు చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు. ప్రభుత్వ భూములు అన్యాక్రాంతమైన అధికారులు పట్టించుకోవడం లేదని, రియల్ వ్యాపారులు ప్రభుత్వ అధికారులు సహకారాన్ని అందిస్తున్నారని అటువంటి అధికారులపై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. ప్రభుత్వ భూములలో ఆక్రమించుకున్న వెంచర్ యజమాన్యంపై చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. అక్రమ వెంచర్ ను పరిశీలించిన డీఎల్‌పీవో శ్యామ్ సుందర్ ఎస్వీ వెంచర్ పై పలు ఆరోపణలు రావడంతో మంగళవారం డీఎల్ పీవో శ్యాంసుందర్ పరిశీలించారు ఈ సందర్భంగా రికార్డులను తనిఖీ చేసి అక్రమం అని తేలితే చర్యలు తీసుకుంటామని అన్నారు.

## ఘనంగా సీతారామచంద్రస్వామి మాస కళ్యాణం



**చారకొండ, మేజర్‌న్యూస్:** నాగర్‌కర్నూల్ జిల్లా చారకొండ మండల పరిధిలోని సిర్సనగండ్లలోని ఆయోధ్యనగర్ (గుట్ట) పై పుణ్య క్షేత్రంగా వెలసిన సీతారామచంద్రస్వామి బ్రహ్మోత్సవాలు మంగళవారం ప్రారంభమయ్యాయి. ఉదయం ధ్వజారోహణము, పతాకావిష్కరణ, అభిషేకం, అలంకరణ, సహస్రనామార్చన కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ చైర్మన్ దేరం రామశర్మ, ఈవో యెన్న శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో ఆలయ పూజారులు బ్యాండు మేళాల నడుమ సిర్సనగండ్లలోని ఆంజనేయస్వామి దేవాలయం నుండి సీతారామచంద్రస్వామి ఉత్సవ విగ్రహాలను దేవాలయ కల్యాణ మండపానికి తీసుకొచ్చారు. మధ్యాహ్నం స్వామివారి మాస కల్యాణోత్సవాన్ని కనుల పండువగా నిర్వహించారు. కల్యాణం అనంతరం మహా నివేదన, మహా నీరాజనము, తీర్థప్రసాద వితరణ కార్యక్రమాలు జరిగాయి. సీతారామచంద్రస్వామి కల్యాణోత్సవానికి వివిధ ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామి వారి కల్యాణాన్ని కనులార తిలకించారు. భక్తులు స్వామి వారిని దర్శించుకొని పూజలు చేశారు. ఆలయం భక్తులతో కిటకిటలాడింది. ఆలయ ప్రాంగణం శ్రీరామనామ స్మరణంతో మారుమోగింది. అంతకముందు సిర్సనగండ్ల గ్రామానికి చెందిన స్వామి వివేకంద యువజన సంఘం యూత్ ఆధ్వర్యంలో రాములోరి బారీ విగ్రహాన్ని శోభయాత్రంగా ర్యాలీగా సిర్సనగండ్ల సీతారామచంద్రస్వామి దేవాలయానికి తీసుకొచ్చారు. ఏలాంటి ఆవాంచనీయ సంఘటనలు జరుగకుండా కల్వకుర్తి డీఎస్పీ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఎస్ఐ రాజశేఖర్ పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేశారు. సీతారామచంద్ర స్వామి మాస కల్యాణానికి డిప్యూట్ తహసీల్దార్ విద్యాదరిరెడ్డి, ఎంఈటీసీ లక్ష్మణనాయక్, వెల్దండ సీఐ విష్ణువర్ధన్ రెడ్డి ,కల్వకుర్తి ఎక్సైజ్ సీఐ వెంకటేశ్వర్ రెడ్డి, ఆలయ మేనేజర్ నిరంజన్, అచ్చంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యకుడు గుండె వెంకట్ గౌడ్, కాంగ్రెస్పార్టీ మండల అధ్యక్షుడు జమ్మికింది. బాల్ రాం గౌడ్, మాజీ జెడ్పీటీసీ భీముడునాయక్, దుర్గారెడ్డి, సందీప్ రెడ్డి , నర్సింహారెడ్డి, ఆలయ అర్చకులు దేరం మురళీదర్ శర్మ, దేరం లక్ష్మణశర్మ, వేణు శర్మ,దేరం ప్రవీన్ శర్మ, దేరం అనంతరామశర్మ, దేరం గోపికృష్ణశర్మ. దేరం వేణుగోపాలశర్మ, దేరం రఘుశర్మ, దేరం జయప్రకాష్ శర్మ, భక్తులు అల్గొన్నారు.

## అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఏర్పాటు



**కృష్ణ మేజర్ న్యూస్ :** ప్రభుత్వ పాఠశాలల బలపేతానికి ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తోంది. అందులో భాగంగానే పాఠశాల మౌలిక సదుపాయాల ఏర్పాటుపై దృష్టి సారించి అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలకు శ్రీకారం చుట్టింది. మండల పరిధిలోని ఖాన్ దొడ్డి ప్రాథమిక పాఠశాలలో మంగళవారం ఉదయం పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఢీ శేఖర్, మహిళా సంఘం అధ్యక్షురాలు దుకాణం సరస్వతి ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీని ఏర్పాటు చేశారు. 1వ తరగతి నుండి 5వ తరగతి విద్యార్థుల మాతృమూర్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రతి తరగతి నుండి ముగ్గురు చోప్పున 15 మంది సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల విద్యా ప్రమాణాలు పెంచి నాణ్యమైన గుణాత్మక విద్యను అందించాలని దృఢ సంకల్పంతో ముందుకు పోతుందన్నారు. పాఠశాల నిర్వహణ, విద్యార్థుల నమోదు , విద్యార్థుల చదువు, నిలకడ, మౌలిక వసతులు ఏర్పాటు, పాఠశాల అభివృద్ధి తదితర అంశాలను ఆదర్శ కమిటీ కి వివరించారు. పాఠశాల బృందం, గ్రామ మహిళ సంఘం అధ్యక్షురాలిని శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఢీ .శేఖర్, ఉపాధ్యాయులు నల్లే శివరాజ్, వెంకటేష్, గ్రామ మాజీ సర్పంచ్ జయలక్ష్మి తిప్పయ్య, గ్రామ మహిళా సంఘం అధ్యక్షురాలు దుకాణం సరస్వతి, మాజీ ఉపసర్పంచ్ అశోక్, మల్లికార్జున్ ,లక్ష్మి శ్రీనివాసులు, మహాదేవ్, వెంకటేష్ ,బస్వరాజ్, లక్ష్మప్ప, రమేష్ ,ఆంజనేయులు, సాయిలు, దత్తు, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుని భార్యకు 5 లక్షల చెక్కు అందజేత



**లింగాల,మేజర్ న్యూస్:** అడవి పంది దాడి ఘటనలో మృతి చెందిన వెంకటస్వామి భార్య అలివేలకు ఐదు లక్షల చెక్కును లింగాలలోని అటవీ క్షేత్రధికారి కార్యాలయంలో ఫారెస్ట్ రేంజర్ వీరేశం మంగళవారం అందజేశారు. పెద్దకొత్తపల్లి మండలం ఆదిరాల గ్రామానికి చెందిన వెంకటస్వామి అనే వ్యక్తి గత సంవత్సరం ఏప్రిల్ నెలలో వ్యవసాయ పనుల నిమిత్తం పొలానికి వెళ్తుండగా మార్గం మధ్యలో అడవి పంది దాడి చేయడంతో వెంకటస్వామి మృతి చెందినట్లు ఫారెస్ట్ రెంజర్ వీరేశం తెలిపారు. బాధిక కుటుంబానికి ఆదుకుంటూ అతని భార్య అలివేలకు 5 లక్షల రుపాయల చెక్కును అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ బీట్ ఆఫిసర్ ఖాదర్ పాషా తదితరులు ఉన్నారు.

## సమగ్ర కులాల అభివృద్దే ప్రభుత్వ లక్ష్యం

### - ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** సమగ్ర కులాల అభివృద్దే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి అన్నారు. మంగళ వారం పట్టణంలోని రాయల్ ఫంక్షన్ లో ఏం బి సి కార్పొరేషన్ చైర్మన్ గా నియమితులైన జేరిపేటి జైపాల్ కు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే నారాయణరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఏం బి సి లతో పాటు రాష్ట్రంలో అన్ని వర్గాల సంక్షేమానికి కృషి చేస్తుందని తెలిపారు, సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో అభివృద్ధి పరుగులు పెడుతుందని అన్నారు. అనంతరం మాజీ మంత్రి చిత్త రంజాన్ దాస్ మాట్లాడుతూ పేదల అభ్యున్నతి కాంగ్రెస్ తోనే సాధ్యమన్నారు. కార్పొరేషన్ చైర్మన్ జెరిపేటి జైపాల్ మాట్లాడారు ఏం బి సి ల కు సీఎం రేవంత్ రెడ్డి ప్రాధాన్యత ఇవ్వడం గొప్ప విషయమన్నారు, ఏం ఎల్ ఏ నారాయణ రెడ్డి, చిత్తరంజన్ దాస్, కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ ఇంఛార్జి ఇందిరా శోభన్, వడ్డెర సంఘం నాయకులు జైపాల్ ను పూల మాల శాలువాలతో ఘనంగా సత్కరించారు, ఈ కార్యక్రమంలో గువ్వాని రాములు, బండల వెంకటస్వామి, జిరిపేటి సత్యనారాయణ రాజు, ఎత్తుల అంతయ్య, దసర్ల వెంకట్ స్వామి, బండారి శ్రీరాములు, దేరంగుల నరసింహ, బరుపటి ఈశ్వర్, పిట్ల కథత్, చిన్న వెంకటస్వామి, వెంకటేష్, గోపాల్ వడ్డే తదితరులు ఉన్నారు.

## ఫిల్టర్ ఇసుక సరఫరాపై పోలీసుల ఉక్కుపాదం

**నవాబ్‌పేట మేజర్‌న్యూస్:** కాకర్ల పహాడ్ గ్రామ సమీపంలో మంగళవారం తెల్లవారుజామున మూడు గంటలకు అనుమతి లేకుండా ఫిల్టర్ ఇసుక రవాణా చేస్తున్న టిప్పర్ ను కానిస్టేబుల్ రాజు గౌడ్ పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించి టిప్పర్ యజమాని సత్యనారాయణ పై ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా టిప్పర్ పట్టుబడిన వాహనంపై కేసు నమోదు చేసి తహశీల్దార్ కు బైండోవర్ చేసినట్లు తెలిపారు. గత కొన్ని రోజులుగా నవాబుపేట మండల పరిధిలోని వివిధ ప్రాంతాల నుంచి ఫిల్టర్ ఇసుక సరఫరా చేసే వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటుతో వరుసగా ఫిల్టర్ ఇసుక రవాణా చేసే వాహనాలను నవాబ్ పేట ఎస్సై అభిషేక్ రెడ్డి ఆదేశాల మేరకు పట్టుకొని కేసు నమోదుచేసి భారీ జరిమానా విధిస్తూ తహశీల్దార్ నాన్య నాయక్ ముందు బైండోవర్ చేస్తున్నారు.ఎంఎల్యే ఆదేశాల ప్రకారం ఫిల్టర్ ఇసుక సరఫరా చేస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించినా అదే తంతు కొనసాగుతోంది అని ఎవరిని విడిచిపెట్టే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు.ఎంతటి రాజకీయ నాయకుల అండదండలు ఉన్నా పట్టించుకోం అని చట్టవిరుద్ధ చర్యలు పాల్పడితే కఠిన చర్యలుఉంటాయని సూచించారు.

## పార్లమెంటు అభ్యర్థి నామినేషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

### : మండల అధ్యక్షుడు రాంచంద్రయ్య



**నవాబ్ పేట మేజర్ న్యూస్ :** ఈ నెల 19న పార్లమెంటు అభ్యర్థి వంశీ చంద్ రెడ్డి నామినేషన్ దాఖలు చేసేందుకు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై దాఖలు చేసేందుకు వస్తున్నారు కావున ఈ కార్యక్రమాన్ని నవపేట్ మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు ఎన్ఎస్యూఐ యువజన కాంగ్రెస్ నాయకులు ఎస్టీ సెల్ బిసి సెల్ మైనార్టీ సెల్ ఎస్సీ సెల్ నాయకులు, మహిళ కాంగ్రెస్ పార్టీ నాయకురాలు అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని అధ్యక్షుడు రాంచంద్రయ్య కోరారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న నవాబ్ పేట మండలం,యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బోవళ్ళ రాజశేఖర్,ఓ బి సి సెల్ మండల అధ్యక్షుడు బంక మల్లేష్ యాదవ్,మైనార్టీ సెల్ అధ్యక్షుడు అజరుద్దీన్,నవపేట్ టౌన్ ప్రెసిడెంట్ తిరుపతయ్య,మండల్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ శ్రీహరి,సత్యం,మండల్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు భాస్కర్ నాయక్,యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ ప్రేమ్ కుమార్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొల్లూరు ఖాజా మైనదిన్,కొత్త కుంట తండా రవి నాయక్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాజేష్,కిషన్ గూడా,గ్రామ అధ్యక్షుడు గోపాల్ యాదవ్,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంట్ ఎన్నికల్లో 17 పార్లమెంట్ స్థానాలు గెలవబోతున్నాం

### - మంత్రి జూపల్లి కృష్ణారావు



**అల్లంపూర్ మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా వడ్డేపల్లి మండలం శాంతినగర్‌లో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించిన మంత్రి జూపల్లి కృష్ణారావు.. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి మాట్లాడుతూ రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో 17 పార్లమెంట్ స్థానాలు గెలవబోతున్నాం. శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ఎవరు ఊహించలేదన్నారు. గడిచిన 10 ఏళ్ల కేసీఆర్ పాలనలో.. ధనిక రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చిన ఘనత కెసిఆర్ దే.. 8 లక్షల కోట్ల అప్పుచేసి.. నియంతృత్వ పాలన చేసి.. 10 సంవత్సరాల కాలంలో ఏ ఒక్క హామీ నెరవేర్చలేని అసమర్ధ పాలన కేసిఆర్ ప్రభుత్వం ది. కుటుంబ పాలన చేసి అవినీతిమయంగా రాష్ట్రాన్ని చేశారు.. ఆరు అడుగుల వ్యక్తి హరీష్ రావును ఉద్దేశించి మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ కృష్ణానది పైన 68.5 టిఎంసి ల నీటి వాటాను సాధించలేకపోయారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం చేసిన చట్టాలను సమర్థించిన కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని బంగారు పళ్లెంలో అప్పచెప్పమన్న బీఆర్ఎస్ నాయకుల వ్యాఖ్యలపై తీవ్రంగా స్పందించారు. రాష్ట్రంలో ఆరు గ్యారెంటీలలో నాలుగు గ్యారెంటీలను పక్కగా అమలు చేసి చూపించాం. నోరు లేని బిఆర్ఎస్ నాయకులు ప్రజలను తప్పుదోవ పట్టించేలా అబద్ధపు మాటలను ప్రచారం చేస్తున్నారు. అలంపూర్ సాగునీటి పరంగా ప్రధానంగా ఆర్డిఎస్ కెనాల్ కింద 81 వేల ఎకరాలకు మూడు రిజర్వాయర్లను అప్పటి మంత్రిగా ఉన్నప్పుడు ప్రతిపాదనలు చేశాం. పది సంవత్సరాలు పూర్తి అయిన మీరు ఎందుకు మిగతా రిజర్వాలను పూర్తి చేయలేదు. పది సంవత్సరాల పాలన చేసిన మీరు అసమర్థులు.. నాలుగు నెలలు పూర్తి చేసిన కాంగ్రెస్ పార్టీపై విమర్శలు చేయడం తగదు. కెసిఆర్ రైతులపై మొసలి కన్నీరు కారుస్తున్నాడు. ఏప్పుడు వరదలు కరువు వచ్చినప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వ సహాయం లో పంటలకు బీమా చేసేవాళ్లం..మీ హాయంలో పంటల బీమాను మొత్తం ఎత్తేశారు. మీకు అధికారం ఉండి కూడా కృష్ణ నదిపై సాగునీటి 68.5 టిఎంసిల నీటి వాటాను తేల్చుకోలేకపోయారు. ఆర్ఎస్ ప్రవీణ్ అంటే గౌరవం ఉంది.. కెసిఆర్ నియంతృత్వ పాలనను ఎండగట్టి కేసీఆర్ మెడల్ వంచుతా అని అన్నావు కానీ చివరకు అదే నియంత దగ్గరికి పోయావు అన్నారు. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి మల్లు రవి అలంపూర్ మాజీ ఎమ్మెల్యే ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్ కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు నాయకులు పాల్గొన్నారు.

## ఒలంపియాడ్ పరీక్షల్లో శ్రీ చైతన్య విద్యార్థుల ప్రభంజనం

### - గ్రాండ్ ప్రైజ్ సాధించిన ఆడెం మనస్వీ యాదవ్



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** వనపర్తి పట్టణ సమీపంలోని చిట్యాల రోడ్ లో ఉన్న శ్రీ చైతన్య టెక్నో స్కూల్ విద్యార్థులు ఇటీవల జాతీయ స్థాయి లో ఇండియన్ నేషనల్ టాలెంట్ సెర్చ్ ఒలంపియాడ్ పరీక్షల్లో సత్తా చాటారు. వనపర్తి శ్రీ చైతన్య టెక్నో స్కూల్ బ్రాంచ్ నుంచి మొత్తం 158 మంది విద్యార్థులు ఈ టాలెంట్ పరీక్షలో పాల్గొనగా 132 మంది విద్యార్థులు చక్కటి ప్రతిభ కనబర్చి వివిధ స్థాయిల్లో బహుమతులు సాధించారు. వారిలో ఆడెం మనస్వీ యాదవ్, గ్రాండ్ ప్రైజ్ (లెనెవో ల్యాప్ టాప్), బి.కార్తికేయ, ద్వితీయ బహుమతి ( స్మార్ట్ వాచ్ ), వి. సంజన తృతీయ బహుమతి ( స్మార్ట్ వాచ్ ) లతో ఇతర బహుమతులను సాధించారు. ఈ సందర్భంగా మంగళవారం స్కూల్ లో ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేసి ఒలంపియాడ్ విన్నర్స్ కు ప్రత్యేక బహుమతులతో పాటు గోల్డ్ మెడల్స్, ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్ మాట్లాడుతూ.... విద్యార్థులు మెరుగైన విద్యతోపాటు వారిలో దాగి ఉన్న సృజనాత్మక ను వెలికి తీసేలా పాఠశాల స్థాయి నుండే ప్రోత్సహిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ మల్లెంపాటి శ్రీవిద్య, పాఠశాల ప్రిన్సిపాల్ జవహర్ బాబు ,ఏజీఎం భాస్కర్ రెడ్డి, కోఆర్డినేటర్ మధు డీన్ గోపి, ఇంచార్జి ప్రాతిమా, ప్రైమరీ ఎంజాయ్ ఇన్చార్జి దీపిక, మరియు ఉపాధ్యాయులు ఉపాధ్యాయ బృందం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మహనీయుల మార్గం అనుసరణీయం - వీసీ లక్ష్మి కాంత్ రాథోడ్



**మహబూబ్ నగర్ విద్యావిభాగం మేజర్ న్యూస్ :** పాలమూరు యూనివర్సిటీలో ఎస్సీ, ఎస్టీ సెల్ ఆధ్వర్యంలో లైబ్రరీ ఆడిటోరియంలో మంగళ వారం మహనీయుల పూలే,బాబు జగ్జీవన్ రామ్, అంబేద్కర్‌ల జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉపకులపతి లక్ష్మీకాంత్ రాథోడ్ ముఖ్యఅతిథి గా హాజరై మాట్లాడుతూ, మహనీయుల మార్గం అనుసరణీయం అని మహనీయుల త్యాగల ఫలితంగానే ఈరోజు అందరము సంతోషంగా జీవిస్తున్నామని, స్వాతంత్ర కంటే ముందు పూలే, అంబేద్కర్ ఎన్నో అసమానతలు చూశారని, స్వాతంత్ర్య అనంతరము బాబు జగ్జీవన్ రామ్ అధికారం లో ఉన్నప్పటికీ అసమానతలు అవమానాలకు గురయ్యారని, మహనీయులను ఆదర్శంగా తీసుకొని జీవితంలో ఉన్నత స్థానానికి ఎదగాలని కాంక్షించారు. అనంతరం పాటలు, వ్యాసరచన, వక్తృత్వ , క్విజ్ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు అతిథుల చేత బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రర్ డాక్టర్ మధుసూదన్ రెడ్డి,ఈసీ మెంబెర్స్ డా నూర్ జహాన్, ఫణి ప్రసాద్,కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ డాక్టర్ రాజ్ కుమార్, డాక్టర్ చంద్ర కిరణ్ డాక్టర్ బషీర్ అహ్మద్,డాక్టర్ అంకం భాస్కర్ డాక్టర్ వెంకట్ రెడ్డి, వివిధ డిపార్ట్మెంట్ల హెచ్వోడీలు డా పర్వతాలు,డాక్టర్ ప్రభాకర్ రెడ్డి డాక్టర్ శ్రీధర్ రెడ్డి, డా జిమ్మీ కార్టన్, డా పుష్పలత, డా మాళవి,డా రవీందర్ రెడ్డి, అధ్యాపకులు డా అర్జున్ కుమార్, డా రవి కుమార్, జ్ఞానేశ్వర్, సురేష్, గాలెన్న,డా రాజశేఖర్, రంగప్ప, డా గురు,పీజీ సెంటర్స్ అధ్యాపకులు సురేందర్, రవీందర్, శ్యామ్ నాన్ టీచింగ్ సిబ్బంది,విద్యార్థి సంఘ నాయకులు బత్తిన రామ్, కృష్ణ, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బి. ఆర్. ఎస్ . నుండి కాంగ్రెసపార్టీలో భారీగా చేరికలు



**చిన్న చింతకుంట మేజర్ న్యూస్ :** ఉమ్మడి చిన్న చింతకుంట మండలం అప్పంపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీకి చెందిన ముఖ్య నాయకులు దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి సమక్షంలో.రైతు కన్వీనర్ కే శాంతి రెడ్డి కే. దేవేందర్ రెడ్డి , కె. హరీష్, మాజీ సర్పంచ్ అనంతరెడ్డి మాజీ ఎంపిటిసి గోవర్ధన్ యాదవ్ , డి. రాజేశ్వర్ రెడ్డి , డ్రైవర్ నాగన్న , మాజీ వార్డ్ మెంబర్ ఆంజనేయ రెడ్డి, మాజీ వార్డ్ మెంబర్ గురకొండ శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ మండ్ల రాజులు, మాజీ వార్డ్ మెంబర్ కొత్త కాపు రాంరెడ్డి, ఎండి. బషీర్, ఎండి. సర్దార్, సి ప్రభాకర్ రెడ్డి, నరసింహ గౌడ్, కొత్త కాపు నరసింహ రెడ్డి, పెండెం. తిరుపతి, పల్లెర్ల సాయి రెడ్డి, ధర్మారెడ్డి, సాలె నరసింహులు, సాకలి దాసు, సాకలి ఆంజనేయులు, సుతారి రవితో పాటు 40 మంది బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు. కాంగ్రెస్ పార్టీలో చేరారు. కొత్తకోట మున్సిపాలిటీ 12 వ వార్డ్ కు చెందిన మాజీ ఎంపీటీసీ సంజీవుడు, మధు, మన్యం కొండ, కంచిమి కొండన్న, నవీన్, చేంద్రి, టి. మురళి, మోగిలి, గణేష్, సయ్యద్ పాషా, శాంతన్న మరియు పలువురు బిఆర్ఎస్ కార్యకర్తలు... ఎమ్మెల్యే జియంఆర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ....యువతకు ఉద్యోగావకాశాలు, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, 10 లక్షల ఆరోగ్య శ్రీ అందించిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని అన్నారు. త్వరలో ఆగస్టు 15వ తారీఖు నాటికి రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేస్తామని తెలిపారు, సీఎం రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన ప్రజా సంక్షేమ పథకాలు, రాష్ట్ర అభివృద్ధికి ఆకర్షితులై ఇతర పార్టీల నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని పేర్కొన్నారు, ప్రతీ కార్యకర్త కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా నిలుస్తున్నదని భరోసా ఇచ్చారు, దేవరకద్ర నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నామని అన్నారు, కాంగ్రెస్ పార్టీలో చేరిన ప్రతీ కార్యకర్త క్రమశిక్షణ, నిబద్ధతతో దేవరకద్ర నియోజకవర్గ అభివృద్ధి లో భాగస్వామ్యం కావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమం లో అప్పంపల్లి సింగి ల్ విండో చైర్మన్ సురేందర్ రెడ్డి. మాజీ సర్పంచ్ లు శ్రీనివాస్ రెడ్డి. హనుమంత్ రెడ్డి. దేవరకద్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెంకటేష్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రంజిత్ రెడ్డి నాయకులు ఎద్దుల మధుసూదన్ రెడ్డి అనిల్ రెడ్డి సురేష్ .శేఖర్ భరత్ రెడ్డి సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## గడపగడపకు బీజేపీ ప్రచారం



**వడ్డేపల్లి మేజర్ న్యూస్** మండల పరిధిలోని తిమ్మాజి పల్లి గ్రామంలో వడ్డేపల్లి బిజెపిమండల అధ్యక్షుడు నర్సింహులు ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారంలో ఈ కార్యక్రమంలో నర్సింలు మాట్లాడుతూ మాట్లాడుతూ.నాగర్ కర్నూల్ అభ్యర్థి భరత్ ప్రసాద్ ను గెలిపించండి మోడీ గ్యారెంటీ నరేంద్ర మోదీ ని నమ్మి గెలిపిస్తేనే తెలంగాణ అభివృద్ధి మళ్లీ ప్రజలు దేశ ప్రధానిగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ని కోరుకుంటున్నారు ప్రతి కార్యకర్త ఓటర్లను కలవడం జరుగుతుందన్నారు కరోనా కష్టకాలంలో మన అందరిని కాపాడినది నరేంద్ర మోడీ కేంద్ర పథకాలు రైతులకు కిసాన్ సన్మానిది పెట్టుబడి సాయం, ఎరువుల సబ్సిడీ, మహిళలకు ముద్ర లోన్, ఉజ్వల గ్యాస్ కనెక్షన్లు, గ్రామీణ ఉపాధి హామీ పథకం, వారి కూలి కూడా 300, గ్రామంలో రోడ్లు, పట్టణాలకు హైవేలు, రైలు మార్గాలు, మొదలగున్నావి. కాంగ్రెస్కు ఎందుకు ఓటేయాలి కాంగ్రెస్ ఏం చేసింది అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ 6 గ్యారంటీలో అమలు చేశారా ఫ్రీ బస్ మహిళలు అడిగారా అధికారంలోకి రాగానే100 రోజులు అన్నారు ఇప్పుడు మాత్రం 17 సీట్లు గెలిపిస్తే రాహుల్ గాంధీ హామీ ఇస్తున్నారు. ప్రజలారా ఆలోచించండి 500 ఏళ్ల హిందువుల కళ అయోధ్య రామ మందిరం నిర్మాణం మోడీ చేతుల మీద జరిగిందంటే ఆలోచించాలని మోడీ కి ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు అయ్య రాజు, రంగస్వామి, ఆంజనేయులు, రాఘవేంద్ర,బి కే శ్రీను, బుగ్గన, వినోద్ బూతు కోఆర్డినేటర్ ,బి ఎల్ ఎ టు ఉపేంద్ర ,బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## వనపర్తి ఆర్టీసీ డిపోకు 26 కొత్త బస్సులు మంజూరు చేయండి

### - ఆర్టీసీ ఎండీ సజ్జనార్ తో రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ చిన్నారెడ్డి భేటీ



**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** వనపర్తి ఆర్టీసీ డిపోకు మరో 26 కొత్త బస్సులు మంజూరు చేయాలని కోరుతూ రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జీ చిన్నారెడ్డి ఆర్టీసీ ఎండికి లేఖ రాశారు. ఈ మేరకు మంగళవారం ఆర్టీసీ ఎండీ సజ్జనార్ తో రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ చిన్నారెడ్డి బస్ భవన్ లో సమావేశమ య్యారు. ప్రజా రవాణాలో వనపర్తి ఆర్టీసీ డిపోకు గొప్ప పేరు ప్రఖ్యాతులు ఉన్నాయని, తెలంగాణ రాష్ట్రంలోనే అతి పురాతన ఆర్టీసీ డిపోగా వనపర్తికి ఖ్యాతి ఉందని చిన్నారెడ్డి పేర్కొన్నారు. నిజాం నవాబుల కాలంలోనే వనపర్తిలో ఆర్టీసీ డిపో ఏర్పాటు అయిందని, వనపర్తి ఆర్టీసీ డిపోకు కొత్తగా మరో 26 బస్సులు మంజూరు చేయాలని చిన్నారెడ్డి ఆర్టీసీ ఎండీ సజ్జనార్ ని కోరారు. అందుకు ఆర్టీసీ ఎండీ సానుకూలంగా స్పందించారు. వనపర్తి పాత బస్టాండ్ ప్రాంతాన్ని అభివృద్ధి పర్చి వాణిజ్య పరంగా షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించాలని కూడా చిన్నారెడ్డి ఆర్టీసీ ఎండీ ని కోరారు. దీంతో ఆర్టీసీ కి ఆదాయం రావడంతో పాటు వనపర్తి పట్టణ ప్రజలకు వ్యాపారపరంగా లాభం చేకూరుతుందని చిన్నారెడ్డి అభిప్రాయపడ్డారు. ఇందుకు ఆర్టీసీ ఎండీ సానుకూలంగా స్పందించారని చిన్నారెడ్డి తెలిపారు.

## సలేశ్వరం సఫారీకి త్వరలో ఏర్పాట్లు

### - సలేశ్వరం జాతర మూడు రోజులే - నిబంధనల అమలు - డిఎఫ్ఓ రోహిత్ గోపిడి



**అమ్రాబాద్, మేజర్ న్యూస్ :** మే నెల తర్వాత సలేశ్వరంకు ఫారెస్ట్ ఆద్వర్యంలో సఫారి సేవలు ప్రారంభించనున్నట్లు డిఎఫ్ఓ రోహిత్ గోపిడీ పేర్కొన్నారు. మంగళవారం మన్ననూర్ ఈసీ సెంటర్ నందు నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. చైత్ర పౌర్ణమి సందర్భంగా నిర్వహించే సలేశ్వరం జాతర ఈనెల 22, 23, 24 మూడు రోజులే పర్మిషన్ ఇస్తున్నట్లు తెలిపారు. జాతరకు వచ్చే భక్తులు ఫారెస్ట్ నిబంధనలు పాటించాలని సూచించారు. ప్లాస్టిక్, మద్యపానం, దూమపానం పూర్తిగా నిషేధం అన్నారు. మూడు రోజుల పాటు నిర్వహించే జాతరలో ఎలాంటి అవాంచనీయ ఘటనలు జరగకుండా అన్ని జాగ్రత్తలు చేపడుతున్నట్లు తెలిపారు. ఫారెస్ట్ ఉన్నతాధికారుల నిబంధనలు రాగానే అన్ని వివరాలు తెలుపుతామన్నారు. చెంచుల ద్వారా ప్రత్యేక స్టాల్స్ ఏర్పాటు చేసి చెంచుల జీవనోపాధిని మెరుగు పర్చునున్నట్లు తెలిపారు. ఏడాదికి మూడు రోజులు జాతర కారణంగా అధికంగా జనాలు రావడంతో కొన్ని ఇబ్బందులు తలెత్తుతున్నాయని, ఇకపై అటువంటి సమస్య లేకుండా ఫారెస్ట్ ఆద్వర్యంలో మే తర్వాత సఫారి, ట్రేకింగ్ ప్యాకేజీ పెట్టనున్నట్లు తెలిపారు. ఈ సఫారీ సేవల ద్వారా ఇకపై ఏడాది మొత్తం సలేశ్వరం దర్శనాన్ని ప్రశాంత వాతావరణంలో జరుపుకోవచ్చని తెలిపారు కార్యక్రమంలో ఎఫ్ఆర్ఓ ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# కెసిఆర్ పాలనలో దేశానికే అన్నం పెట్టే స్థాయికి తెలంగాణ వెళ్ళింది

### - కాంగ్రెస్ ఇచ్చిన ఆరు హామీల్లో అమలు చేయడంలో ప్రభుత్వం విఫలం - రుణమాఫీ రైతుబంధు జాడలేదు

### - మహబూబ్నగర్ లోక్ సభ బిఆర్ఎస్ అభ్యర్థి ఎంపీ మన్నె శ్రీనివాస్ రెడ్డి





**చిన్న చింతకుంట మేజర్ న్యూస్ :** మండల కేంద్రములోని మెస్‌గార్డెన్లో పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ మహబూబ్ నగర్ ఎంపీ అభ్యర్థి మన్నే శ్రీనివాస్ రెడ్డి మద్దతుగా మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో చిన్న చింతకుంట మండల బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం. హాజరైన మహబూబ్ నగర్ లోకసభ బి ఆర్ ఎస్ అభ్యర్థి, ఎంపీ మన్నే శ్రీనివాస్ రెడ్డి,మాజీ మంత్రులు శ్రీనివాస్ గౌడ్ మాజీ ఎమ్మెల్యే లు చిట్టెం రామ్మోహన్ రెడ్డి . రాజేందర్ రెడ్డి. ,ఆల వెంకటేశ్వర్ రెడ్డి , పాల్గొన్నారు ఈ సందర్భంగా మహబూబ్ నగర్ లోక్ సభ బి ఆర్ ఎస్ అభ్యర్థి ఎంపీ మన్నే శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రెండోసారి కెసిఆర్ గారు నాకు అవకాశం ఇచ్చారు. పార్టీ కష్ట కాలంలో నేను మహబూబ్ నగర్ ఎంపీ గా పోటీ చేస్తున్నాను.. ఎంతోమంది వద్దని చెప్పిన బి ఆర్ ఎస్ గత పదేళ్ళ కాలంలో చేసిన అభివృద్ధి పనులను నమ్ముకుని పోటీ చేస్తున్నాను. బి ఆర్ ఎస్ హాయం లో విద్యుత్, సాగు, తాగు నీరు, మౌళిక వసతుల కల్పన జరిగింది. కెసిఆర్ పాలనలో దేశానికే అన్నం పెట్టె స్థాయి కి తెలంగాణ వెళ్ళింది. కాంగ్రెస్ ఇచ్చిన ఆరు హామీల్లో ఒక్కటి అమలు చేయలేదు. రుణమాఫీ, రైతు బంధు జాడ లేదు.. తెలంగాణ హక్కుల కోసమే పార్లమెంట్ లో తెలంగాణ గళం వినిపించాము. కాంగ్రెస్, బిజెపి ఎంపీ లో ఒక్కనాడు మాట్లాడలేదు. దర్యాప్తు సంస్థలు దుర్వినియోగం చేస్తూ రాజకీయం చేస్తున్నారు. మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ముగ్గురు అభ్యర్థుల్లో స్థానికులు మన మన్నే శ్రీనివాస్ రెడ్డి..పిలిస్తే పలికే నాయకుడు మన ఎంపీ గతం లో పోటీ చేసిన అభ్యర్థులే మళ్ళీ పోటీ చేస్తున్నారు.ఏనాడైనా ఇటువంటి వైపు వచ్చారా? వరదలు వస్తే కూడా ఇటు వైపు కన్నెత్తి చూడలేదు. కాంగ్రెస్, బీజేపీ ఏం చేసింది. బి ఆర్ ఎస్ ఏం చేసిందో మీ కళ్ళ ముందు ఉంది. బీజేపీ మతం పేరుతో అధికారం లోకి వచ్చింది.. కాంగ్రెస్ అమలు సాధ్యం కానీ హామీలు ఇచ్చి అధికారం లోకి వచ్చిందన్నారు. మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు కాంగ్రెస్ పాలన అర్థం అయింది. గ్రామాల్లో పరిస్థితులు దయనీయంగా మారాయి.. కాంగ్రెస్ కి ఎందుకు ఓటు వేశామా అని ప్రజలు ఆలోచన లో పడ్డారు. బోనస్ ఇస్తా అని మద్దతు ధర కూడా రైతులకు ఇవ్వట్లేదు. తెచ్చిన తెలంగాణ ను అభివృద్ధి చేసుకున్నాం.నాలుగు నెలల్లోనే తెలంగాణలో కరువు ఛాయలు కనిపిస్తున్నాయి. ఎండిన పంటలు, ఎండిన బోర్లు,చెరువులు గ్రామాల్లో కనిపిస్తున్నాయి. రెండు లక్షల రుణమాఫీ,15 వేలు రైతు బంధు, ఐదు వందల బోనస్,పెన్షన్ నాలుగు వేలు పెన్షన్ వస్తాయనీ ఓటు వేసిన ప్రజలు మోస పోయారు. రైతు బంధు లేదు, రుణమాఫీ లేదు... కాంగ్రెస్ చెప్పేదొకటి, కాంగ్రెస్ చేసేదొకటి. వచ్చే నెల 13 న పోలింగ్ ఉంటుంది.ప్రతి కార్యకర్త అసెంబ్లీ ఎన్నికల్లో పని చేసిన దాని కంటే రెట్టింపు ఉత్సాహం తో పనిచేసి కారు గుర్తుకు ఓటు వేసి మన్నె శ్రీనివాస్ రెడ్డి గారిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ మాజీ చైర్మన్ వెంకటేశ్వర్ రెడ్డి జడ్పిటిసి వట్టెం రాజేశ్వరి రాము మండల అధ్యక్షులు కోట రాము జిల్లా సర్పంచ్ ల సంఘం అధ్యక్షులు మోహన్ గౌడ్ మండల యూత్ అధ్యక్షులు లంకాల రాఘవేందర్ రెడ్డి టిఆర్ఎస్ నాయకులు కరుణాకర్ రెడ్డి ఉంద్యాల వెంకటేశ్వర్ రెడ్డి వేణుగోపాల్ అజయ్ కుమార్ రెడ్డి రాధాకృష్ణారెడ్డి .దేవరకద్ర మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ దశరథ్ రెడ్డి ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు సురేందర్ నాయక్ మాజీ సర్పంచులు హరిత హర్షవర్ధన్ రెడ్డి కోట సుప్రియ రాము రఘువర్ధన్ రెడ్డి రవీందర్ రెడ్డి. హైమావతి శివ శంకర్ గౌడ్ మండలంలోని గ్రామాల టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకులు బ్యానర్లో రాముని బొమ్మ వేసుకున్నంత మాత్రాన కాషాయ వాదులు కాలేరు

### -యువ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొండె గణేష్



**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** మంగళవారం భారతీయ జనతా యువమోర్చా పాలమూరు జిల్లా అధ్యక్షులు పల్లె తిరుపతి ఆధ్వర్యంలో బీజేపీ జిల్లా కార్యాలయంలో యువ సమ్మేళన సన్నాహక సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెవైఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గణేష్ పాల్గొని పార్లమెంట్ ఎలక్షన్స్‌లో భారతీయ జనతా యువమోర్చా కార్యకర్తల పనితీరు గురించి మరియు 1 బూత్ 10 యూత్ కమిటీలను పూర్తిస్థాయిగా ఏర్పాటు చేసుకోవాలని పిలుపునిచ్చారూ. ఈరోజు భారతదేశ చరిత్రలోనే మచ్చలేని నాయకుడిగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కొనసాగుతున్నారు. అదేవిధంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ భారతదేశాన్ని ప్రజలకు భారతదేశానికి ప్రపంచవ్యాప్తంగా సుస్థిర గౌరవాన్ని పెంపొందించే విధంగా వారి పాలన గత పది సంవత్సరాలు నడిచిందన్నారు. అటువంటి పాలనలో గల భారతీయ జనతా పార్టీలో కార్యకర్తలవడం మన అదృష్టంగా భావిస్తున్నాం అన్నారు. అదేవిధంగా పాలమూరు పార్లమెంటు పరిధిలో కాంగ్రెస్ పార్లమెంటు అభ్యర్థి చల్లా వంశీచందర్ రెడ్డి శ్రీరామ నవమి సందర్భంగా పలుచోట్ల బ్యానర్లు ఏర్పాటు చేసుకున్నారు. అవి షో ఆఫ్ చేయడానికి మాత్రమే కాంగ్రెస్ పార్టీ నాయకులు పనికొస్తారని బ్యానర్ లో కాషాయ కలర్ వేసుకున్నంత మాత్రాన రాముని కోసం పరితపించేవాళ్లు ఎన్నటికీ కాంగ్రెస్ వాళ్ళు కారని అసలు సిసలైన కాషాయవాదులు రామభక్తులు భారతీయ జనతా పార్టీ కార్యకర్తలని పార్టీ స్థాపించినప్పటి నుంచి అయోధ్యలో రామజన్మభూమి సంకల్పంగా కార్యకర్తలను మలచిన సిద్ధాంతం ఏదైనా ఉంది అంటే అది భారతీయ జనతా పార్టీ సిద్ధాంతం మాత్రమే అని అటువంటి పార్టీలో పని చేయడం మన పూర్వజన్మ సుకృతంగా భావించాల్సిందిగా కోరుతున్నామన్నారు.అదేవిధంగా ప్రపంచంలోనే అత్యధిక యువత గల దేశం భారతదేశం అటువంటి భారతదేశంలో యువత కోసం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అనేక రకమైన కార్యక్రమాలు యువతకు లబ్ధి చేరే పథకాలు తీసుకురావడం జరిగిందన్నారు. కార్యకర్తలందరూ పెద్ద ఎత్తున మహబూబ్నగర్ పార్లమెంట్ అభ్యర్థి డీకే అరుణను అత్యధిక మెజార్టీతో గెలిపించే దిశగా కార్య చరణ రూపొందించుకో వాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు పి శ్రీనివాస్ రెడ్డి ,జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తకోట కిరణ్ కుమార్ రెడ్డి , పాలమూరు పార్లమెంటు ప్రబారి రాము యాదవ్ ,రాష్ట్ర కార్యదర్శులు పేట అశోక్ , మంత్రి సుధీర్ ,రాష్ట్ర నాయకులు అరవింద్ ,వివిధ మండలాల అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు,బిజెవైఎం జిల్లా ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# మరోసారి రైతులను మోసగించడానికే రైతు రుణమాఫీ ప్రకటన

### - బిజెపి జిల్లా అధికార ప్రతినిధి ఎడ్ల బాలవర్ధన్ గౌడ్



**నవాబ్ పేట మేజర్ న్యూస్ :** రాష్ట్రంలోని రైతులను మరోసారి మోసం చేయడానికే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆగస్టు 15వ తేదీన రైతుల రుణాలను మాఫీ చేస్తానని ప్రకటన చేశారని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి ఎడ్ల బాలవర్ధన్ గౌడ్ విమర్శించారు. బుధవారం మండల కేంద్రంలోని బిజెపి పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సాధ్యం కానీ హామీలను ఇచ్చి అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తెచ్చిన రేవంత్ రెడ్డి పార్లమెంట్ ఎన్నికలలో గెలిస్తేనే తన పదవి నిలుస్తుందని, లేకుంటే పదవి పోతుందనే అభద్రతాభావం ఆవహించడంతో మళ్లీ అసాధ్యం కానీ హామీలను ఇస్తూ ప్రజలను మోసగిస్తున్నారని ఆయన ఆరోపించారు. రాష్ట్రంలో ఇప్పటికే 25 శాతానికి పైగా బీసీ ఏ గ్రూపులో కులాలు ఉండగా అదే గ్రూపులో ఏడు శాతానికి పైగా ఉన్న ముదిరాజ్ కులస్తులను చేర్చేందుకు తన వంతు కృషి చేస్తానని ముఖ్యమంత్రి ప్రకటన చేయడం హాస్యాస్పదంగా ఉందని ఆయన ఎద్దేవా చేశారు. ఇప్పటికే బీసీ ఏ గ్రూపులో ఉన్న కులాలవారు ఉద్యోగాలు దొరకక అల్లాడుతుంటే అదే గ్రూప్ లో ముదిరాజులను చేరుస్తానని ప్రకటన చేయడం వారి మధ్య గొడవలు పెట్టడానికేనని ఆయన అన్నారు. ప్రజలు మళ్లీ కాంగ్రెస్ నాయకుల కల్లబొల్లి మాటలు నమ్మి మోసపోవద్దని, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వం లోని బిజెపి ప్రభుత్వ ఆధ్వర్యంలోనే దేశం సుస్థిరంగా,సురక్షితంగా ఉంటుందని, అందువల్ల ప్రజలు బిజెపి పార్టీ బలపరిచిన అభ్యర్థులకే ఎన్నికల్లో ఓట్లు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని, ఈనెల 18న మహబూబ్ నగర్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి డీ కే అరుణ నామినేషన్ కార్యక్రమానికి మండలం నుండి పెద్ద ఎత్తున పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు,ప్రజలు స్వచ్ఛందంగా తరలిరావాలని బాలవర్ధన్ గౌడ్ పిలుపునిచ్చారు. ఈ విలేకరుల సమావేశంలో పార్టీ మండల అధ్యక్షుడు గవిన్ల రాజు, నాయకులు యాదయ్య,బాలస్వామి, లక్ష్మీనారాయణ, శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఓట్ల కోసమే బీసీ జపం

## - స్వతంత్ర అభ్యర్థి రామలింగం



**మక్తల్, మేజర్ న్యూస్:** మక్తల్ మండల పరిధిలోని ఖానాపూర్ కర్ని చిట్యాల గ్రామాల్లో పాలమూరు పార్లమెంటు స్వతంత్ర అభ్యర్థి పర్యటన చేస్తూ యువతను రైతులను ఆదుకోవాలి అని అధికారంలోకి రాకముందు ఆరు గ్యారెంటీల హామీలు ఇచ్చి ఈరోజు వరకు ఒక గ్యారెంటీని మాత్రమే ప్రజలకు అందుబాటులో తీసుకొచ్చి మిగతా ఐదు గ్యారెంటీలను తుంగలో తొక్కిన వ్యక్తి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈరోజు పాలమూరు పార్లమెంటు సీటు ఎక్కడ ఓడిపోతానేమోనని భయంతో ముదిరాజులకు మంత్రి పదవి ఇస్తానని ఆశ చెప్పి ఓట్లు దండుకోవడం కోసం ఎన్నో ప్రయత్నాలు చేస్తున్నాడని రామలింగం ఆగ్రహం వ్యక్తం చేశారు. డిసెంబర్ 9న రైతు రుణమాఫీ చేస్తానని రైతులందరికీ రైతుబంధు ఎకరాకు 15000 ఇస్తానని కళ్యాణ లక్ష్మి కింద తులం బంగారం ఇస్తానని నూతన పెన్షన్ విధానాన్ని 4000 పెంచిస్తానని అందరికీ హామీలు ఇచ్చి చివరికి అధికార పీటమెక్కిన తర్వాత రోజుకో మాట మాట్లాడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని రాబోవు పార్లమెంటు ఎలక్షన్లో ప్రజలందరూ ఆలోచన చేసి ఓటు వేయాలని రామలింగం అన్నారు. ఈ కార్యక్రమంలో మారుతి రఘు కృష్ణ నరసింహ మూర్తి శ్రీనివాసులు ఉన్నారు.

# వరి కొనుగోలు కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పించాలి

## - కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్:** వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు మౌలిక వసతులు కల్పించాలని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశించారు మంగళవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాలో నిర్దేశించిన 242 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలన్నింటినీ పూర్తి స్థాయిలో ప్రారంభించాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు కనీస మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఇప్పటికే కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు పంపించాలని,ధాన్యాన్ని కొనుగోలు చేసిన తర్వాత 24 గంటల్లోపు ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేయాలని ఆదేశించారు. రైతులు పంట అమ్మిన 48 గంటల్లో రైతులకు నగదు పడే విధంగా చర్యలు తీసుకోవాలని అందుకు ఎప్పటికప్పుడు వివరాలు ఆన్లైన్ లో అప్లోడ్ చేయాల్సి ఉంటుందని సూచించారు. జిల్లాలోని మిల్లుల నుంచి రావాల్సిన సి.యం.ఆర్ బియ్యం సకాలంలో అందించే విధంగా ఉప తహసిల్దార్ లు పర్యవేక్షణ చేయాలని సూచించారు. గత మూడు సీజన్లకు సంబంధించి మిల్లర్లు కార్పొరేషన్ కు అందించాల్సిన 18వేల మెట్రిక్ టన్నుల పెండింగ్ ధాన్యాన్ని ఏప్రిల్ 30వ తేదీ లోపు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. గతంలో నాణ్యత లేని బియ్యం ఇచ్చిన మిల్లర్లకు నోటీసులు పంపి ధాన్యాన్ని వెనక్కి పంపామని, బదులుగా వారి నుంచి నాణ్యమైన ధాన్యం తిరిగి సేకరించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డీ.ఎస్.వో శ్రీనివాసులు, డీఎం ప్రవీణ్, మార్కెటింగ్ అధికారి స్వరణ్ సింగ్, డీఆర్డీవో పీడీ, డీటీలు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డి పేట జిల్లా ఉంటుందో ఊడుతుందో చెప్పకుండా వెళ్లిపోయాడు

## - బి.ఆర్.ఎస్ జిల్లా అధ్యక్షులు రాజేందర్ రెడ్డి - మూడు నెలలోనే ప్రజలకు కెసిఆర్ పాలన గుర్తుకోస్తుంది
## - మన్నే శినన్నను అత్యధిక మెజార్టీతో గెలిపించుకుందాం



**నారాయణపేట మేజర్న్యూస్:** మంగళవారం నారాయణపేట జిల్లా కేంద్రం సింగారం చౌరస్తా దగ్గర బి.అర్.ఎస్ పార్టి కార్యాలయ ఆవరణలో జరిగిన నారాయణపేట నియోజకవర్గం బి.ఆర్.ఎస్ కార్యకర్తల సన్నాహక సమావేశ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా మాజీఎమెల్యే యస్.రాజేందర్రెడ్డి మాట్లాడుతూ ఎక్కడైతే పోగొట్టుకు న్నామో అక్కడే వెతుక్కోవాలనే వాస్తవాన్ని గ్రహించి ప్రజలు యం.పి ఎన్నికల్లో మన్నె శ్రీనివాస్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని కోరారు. రాబోవు ఎమ్మెల్సీ ఎన్నికల్లో భారీ మెజారిటీతో విజయం సాధించబోతున్నామని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పిన ఆరు గ్యారంటీలు అమలు అవుతున్నాయా లేదా అనే విషయాన్ని ప్రతీ ఇంటికి వెళ్లి అడగాలి, 2 లక్షల రూపాయల రుణమాఫి డిసెంబర్ 9న అని చెప్పి ఆగస్ట్ 15 కి తేదీ మార్చారు. కాంగ్రెస్ రావాలి మార్పు రావాలి అంటే ఇచ్చిన హామీలకు తేది లు మారుస్తూ పోవడమే కాంగ్రెస్ మార్పు చేయడం అంటే ఇదేనా అంటూ హెద్దేవా చేశారు. వంద రోజులలో అరు గారెంటి అంటూ కాంగ్రెస్ పంచిన గారేంటి కార్డుల ను గుర్తు చేస్తూ రేవంత్ రెడ్డి చెప్పిన అరు గ్యారెంటీ లు అమలు కాకపోతే భారాస కు ఓటు వేయాలని కోరారు. గతంలో బి.ఆర్.ఎస్ ప్రభుత్వం అమలు చేసిన పథకాలను ప్రజల్లోకి పదే పదే తీసుకెళ్లాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కేసీఆర్ పాలనో పుట్టిన బిడ్డకి కెసిఆర్ కిట్టు నుండి మొదలు పెడితే పెళ్ళిలకు కళ్యాణలక్ష్మి, శ్యాధిముభరక్, మహిళలకి 2016 రూ,,ల పింఛాన్ , రైతులకి రైతు భీమా, రైతు బంధు, బీసీ, ఎస్సీ బంధు, గిరిజనులకు తండా లను గ్రామ పంచాయితీ లను ఏర్పాటు చేసి, కొత్త మండలాలు, కొత్త జిల్లాలు ఏర్పాటు చేసిన ఘనత కెసిఆర్ కి చెందుతుందని ఇలా చెప్పుకుంటే మనిషి పుట్టుక నుంచి చనిపోయాక కూడా కెసిఆర్ పథకాలు వారి కుటుంబానికి ఉపయోగ పడ్డాయని పార్టీ నుండి వెళ్ళే వాళ్ళను వెళ్ళనివ్వండి.ఎవ్వరూ అధైర్య పడొద్దు పాత నీరు పోతేనే కొత్త నీటికి విలువ వస్తుందని హితువు పలికారు. రాబోయే కాలంలో కేసీఆర్ కే ప్రజలు పట్టం కడతారని , కేసీఆర్ కు పెదలంటే అవాజ్యమైన ప్రేమని, 28రోజులు చాలెంజ్ గా తీసుకుని పని చేస్తే మన్నె శ్రీనివాస్ రెడ్డి విజయం తథ్యమని అందుకు ప్రతి ఒక్కరు విజయం కోసం కష్ట పడాలని ప్రజలు మనకు ఇచ్చిన ప్రతిపక్ష పాత్రను అత్యంత సమర్ధనీయంగా పని చేస్తాయలని అన్నారు. ఇప్పటికైనా గతంలో జరిగిన తప్పులన్నిటిని నిజాయితీగా స్వీకరించి వాటిని పునరావృతం కాకుండా జాగ్రత్త పడుతూ ముందుకెళ్లాలని తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్, బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన వ్యక్తి మన్నె శ్రీనివాస్ రెడ్డి ని కారు గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించాలని రాజేందర్ రెడ్డి కోరారు. ఇట్టి కార్యక్రమనికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, మహబూబ్ నగర్ పార్లమెంటు అభ్యర్థి మన్నే శ్రీనివాస్ రెడ్డి బి.అర్.యస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ శ్యాసనసభ్యులు యస్. రాజేందర్ రెడ్డి, దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి, షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి జిల్లా మరియు నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అందరి త్యాగ ఫలితమే ప్రభుత్వం ఏర్పాటు

## - ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్:** అందరి త్యాగ ఫలితమే నేడు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. పార్లమెంటు ఎన్నికల సందర్భంగా పట్టణం లోని క్రౌన్ గార్డెన్ లో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ కార్యకర్తల సన్నాహక సమావేశం లో పాల్గొని ఆయన మాట్లాడారు. గల్లి నుంచి డిల్లీ వరకు కాంగ్రెస్ పార్టీ ని ఇబ్బంది పెట్టేందుకు కుటిల యత్నాలు చేస్తున్నారని, బిఆర్ఎస్ బిజేపి రెండు లోపాయికారీ ఒప్పందం కుదుర్చుకుని పనిచేస్తున్నాయని ఆయన ఆరోపించారు. వారి కుటిల రాజకీయాలను తిప్పికొట్టేందుకు అందరూ సమాయత్తం కావాలని, మన మహబూబ్ నగర్ ఖ్యాతి పెంచే విధంగా పనిచేయాలని, క్రమశిక్షణ గల కార్యకర్తగా పనిచేసి కాంగ్రెస్ పార్టీ గెలుపునకు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. పదవులు కష్టపడే వారిని కాస్త అటు ఇటుగా వరిస్తాయి అని ఆయన స్పష్టం చేశారు. ఈ ముప్పై రోజులు మనం కష్టపడితే వేల కోట్ల రూపాయలు వరదలాగా మన మహబూబ్ నగర్ అభివృద్ధికి వస్తాయని నాలుగు నెలల లోనే 5వేల కోట్ల రూపాయలు వివిధ అభివృద్ధి పనులకు వచ్చాయని, రానున్న ఐదు సంవత్సరాల్లో 50 వేల కోట్ల రూపాయలు వస్తాయి అని, ఆ నిధులను మన మహబూబ్ నగర్ ను ఇరిగేషన్ ప్రాజెక్టుల నిర్మాణానికి, విద్యాసంస్థల ఏర్పాటు కోసం, మన మహబూబ్ నగర్ బిడ్డల భవిష్యత్తు కోసం ఈ సారి కాంగ్రెస్ పార్టీ కి అండగా నిలిచి పనిచేయాలని ఆ భగవంతుని ఆశీర్వాదము చేత 70 యేండ్ల తర్వాత మహబూబ్ నగర్ జిల్లా కు కలిగిన అవకాశం అందిపుచ్చుకుని అభివృద్ధి కి బాటలు వేసుకుందాం అని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిడబ్ల్యుసి ప్రత్యేక ఆహ్వానితులు, మహబూబ్ నగర్ ఎం పి అభ్యర్థి డాక్టర్ చల్లా వంశీచంద్ రెడ్డి,జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసుధన్ రెడ్డి,, టి పిసిసి ప్రధాన కార్యదర్శి మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, వినోద్ కుమార్, టి పిసిసి ప్రధాన కార్యదర్శి సంజీవ్ ముదిరాజ్, , మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, ఎపి మిథున్ రెడ్డి , బిసి కార్పొరేషన్ చైర్మన్ శ్రీకాంత్ గౌడ్, మహబూబ్ నగర్ జిల్లా మహిళా అధ్యక్షురాలు వసంత, మున్సిపల్ వైస్ చైర్మన్ షబ్బీర్ అహ్మద్, జిల్లా ఎస్సి సెల్ చైర్మన్ సాయిబాబా, %×చీుఖజ% రాములు మైనారిటీ సెల్ చైర్మన్ ఫయాజ్, సత్తూర్ చంద్రకుమార్ గౌడ్, ఎన్ పి వెంకటేష్, బెక్కరి మధుసూదన్ రెడ్డి, మారేపల్లి సురేందర్ రెడ్డి, %చీుఖ×% అవేజ్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లక్ష్మణ్ యాదవ్, అజ్మత్ అలి, కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వంశీచంద్రరెడ్డి నోరు అదుపులో పెట్టుకోవాలి

## - భారీ మెజారిటీతో డీకే అరుణ గెలుపు ఖాయం - కె.రాములు



**మహబూబ్నగర్ మేజర్న్యూస్:** మంగళవారం జిల్లా బిజెపి కార్యాలయంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. పార్లమెంట్ అధికార ప్రతినిధి కె. రాములు మాట్లాడుతూ, ఓటమి భయంతో కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి వంశీ చందర్ రెడ్డి నోటికొచ్చినట్లు దొరసాని ..దొరసాని అంటూ డీకే అరుణ ను విమర్శించడం మానుకోవాలని హెచ్చరించారు. నారాయణపేట ఎమ్మెల్యే పర్ణిఖ రెడ్డి మరి పెద్ద దొరసానా.. చిన్న దొరసాన తానే చెప్పాలి అన్నారు. బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు ,బిజెపి పాలమూరు పార్లమెంటు అభ్యర్థి డీకే అరుణ ను దొరసాని అని సంభోదించడం మంచిపద్ధతి కాదన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొడంగల్ ఎమ్మెల్యే గా ఉన్నప్పుడు తాను వికారాబాద్ పరిగి కొడంగల్ కృష్ణ రైల్వే లైన్ కు కృషి చేశానని గొప్పలు చెప్పారు. అసలు దాని పట్ల నీకు అవగాహన ఉందా అని వంశిని ప్రశ్నించారు. పాలమూరు రంగారెడ్డికి అడ్డు పడ్డది రేవంత్ రెడ్డి కాదా అని అన్నారు. 22 ఆగస్టు 2021 లో వికారాబాద్.. కృష్ణ రైల్వే మార్గం కొరకు అభ్యర్థి డీకే అరుణ ,మాజీ ఎమ్మెల్సీ రామచంద్ర రామచంద్రరావు, బిజెపి సీనియర్ నాయకులు నాగు రావు నా మాజీ, కేంద్రమంత్రి ,రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి లను కలిసి కేంద్ర రైల్వే మంత్రి కి లేఖ ఇచ్చారని గుర్తు చేశారు. లేఖకు మంత్రి స్పందిస్తూ సెప్టెంబర్ 8 , 2023 న కేంద్ర రైల్వే శాఖ మంత్రులు అనుమతులు ఇస్తూ రూ 4, 193 కోట్ల రూపాయల నిధులను కేటాయించి టెండర్స్ కూడా పిలుపునిచ్చారని గుర్తు చేశారు. కేంద్ర ప్రభుత్వం నారాయణ పేటకు సైనిక్ స్కూల్ ను శాంక్షన్ చేసిన ఘనత బిజెపిదే అన్నారు. పాలమూరు.. రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి అంకురార్పణ చేసింది అభ్యర్థి బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ అన్నారు. రాజకీయ దురుద్దేశంతో అరుణ పై ఆరోపణ చేయడం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తగదన్నారు. పాలమూరు రంగారెడ్డి పాత డిజైన్ అమలయితే కొడంగల్ ప్రాంతానికి నష్టం వస్తుందని భూములు మునిగిపోతాయని అప్పటి ముఖ్య మంత్రి కేసి ఆర్ తో కుమ్మ కై అట్టి ప్రాజెక్టు డిజైన్ మార్పుకు కారణం కాంగ్రెస్ నాయకులే అన్నారు. నరేంద్ర మోడీ ప్రధాని అయిన తర్వాత అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు మహిళా లకు 33 శాతం రిజర్వేషన్ ఎస్సీ ,ఎస్టీ ,బీసీ లకు మైనార్టీలకు సముచిత స్థానం ఇచ్చారన్నారు. ఈ ఎన్నికల్లో మీ పార్టీ దేశవ్యాప్తంగా రాష్ట్రంలో కూడా ఓడిపోతుందని భయంతో మేకపోతు గంభీరాన్ని ప్రదర్శిస్తున్నారు. బిజెపి అభ్యర్థి పట్ల తమ పార్టీ పట్ల అనుచిత వ్యాఖ్యలు చేస్తే ప్రజల చేత తగిన గుణపాఠం ఎదుర్కోక తప్పదన్నారు. పత్రిక సమావేశంలో జిల్లా అధ్యక్షులు పి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షురాలు నిరంజనమ్మ, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్. రమేష్, కిరణ్ కుమార్ రెడ్డి, జిల్లా కార్య దర్శులు పద్మ వేణి ,బుచ్చిరెడ్డి సీనియర్ నాయకులు సత్యం, పాండు రంగారెడ్డి, అచ్చు గట్ల అంజయ్య,పోతుల రాజేందర్ రెడ్డి , జా జం సుబ్రహ్మణ్యం, తదితరులు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను
సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక
సూర్య
లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన
విద్యావంతులకు, విలేకరులకు
మహబూబ్నగర్ జిల్లా :
హన్వాడ, అడ్డాకుల, భూత్పూర్
గద్వాల జిల్లా : ఉండవెల్లి, కేటిదొడ్డి,
అలంపూర్, గట్టు, రాజోలి, మల్దకల్, ఇటిక్యాల
నారాయణపేట జిల్లా : నారాయణపేట ప్రతినిధి,
రూరల్, కోస్గి టౌన్, గుండుమాల్
ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757